



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 224 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 20 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :224 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 20 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# విజయసాయి ఒక బట్టేబాజ్... త్వరలోనే అతడి చరిత్ర మొత్తం చెబుతా

- ఏపీ లిక్కర్ స్కాం కేసులో రాజ్ కసిరెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- ఇప్పటి వరకు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన సిట్
- అజ్ఞాతం నుంచి ఆడియో సందేశం వెలువరించిన రాజ్ కసిరెడ్డి



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి తాజాగా ఓ ఆడియో సందేశం వెలువరించారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణల పట్ల ఆయన ఈ ఆడియో క్లిప్పింగ్ ద్వారా బదులిచ్చారు. ఏపీ లిక్కర్ స్కాంను దర్యాప్తు చేస్తున్న సిట్ వరుస నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో, రాజ్ కసిరెడ్డి అజ్ఞాతం నుంచి ఆడియో సందేశం పంపడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆడియో క్లిప్పింగ్ లో రాజ్ కసిరెడ్డి ఏమన్నారంటే... "లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి సిట్ అధికారులు నాకు రెండు సార్లు నోటీసులు పంపారు. నాపై వచ్చిన ఆరోపణల పట్ల నేను న్యాయపరంగా పోరాటం చేస్తున్నా. సిట్ నోటీసులపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాను. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. న్యాయపరమైన రక్షణ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించాను. ముందస్తు బెయిల్ కోసం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నా. మద్యం కుంభకోణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై విజయసాయిరెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదు. న్యాయపోరాటం ముగిశాక మీడియాను పిలిచి విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం చెబుతా" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కసిరెడ్డి... విజయసాయిని 'బట్టేబాజ్ మనిషి' అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఒకవైపు వాదనలు విని మీడియాలో వార్తలు ప్రసారం చేయొద్దని, తన వాదన కూడా వినాలని, త్వరలోనే మీడియా

వివరాలు 2లో..

## ఇంతకీ రాజ్ కసిరెడ్డి ఎక్కడ...?

- ఏపీలో లిక్కర్ స్కాంలో రాజ్ కసిరెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- ఆడియో సందేశం వెలువరించిన రాజ్
- దాంతో అతడి ఆచూకీపై మరోసారి చర్చ

పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కాంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి తాజాగా ఆడియో సందేశం వెలువరించిన నేపథ్యంలో, ఆయన ఎక్కడున్నారన్న విషయం మరోసారి చర్చనీయాంశంగా మారింది. రాజ్ కసిరెడ్డి ఆచూకీపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. గత ఏడాది ఆగస్టు 23న ఆయనపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసినప్పటికీ, ఆయన నేపాల్ మీదుగా స్కాట్లాండ్ పారిపోయి, అక్కడి నుంచే న్యాయ పోరాటం చేస్తున్నారని, ఈ ఆడియో కూడా అక్కడి నుంచే పంపి ఉంటారని ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ వాదనల పట్ల పోలీసు వర్గాల నుంచి ఎలాంటి స్పందన లేదు. కసిరెడ్డి దేశం విడిచి వెళ్లలేదని, డిజిటల్ ఆధారాలు

వివరాలు 2లో..

## వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చక్రం తిప్పింది విజయసాయే

- విజయసాయిరెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన వైవీ సుబ్బారెడ్డి
- జగన్ కోటరీ గురించి తీవ్ర విమర్శలు గుప్పించిన విజయసాయిరెడ్డి
- వైసీపీపై అభియోగాలు మోపేందుకు విజయసాయి చూస్తున్నారన్న సుబ్బారెడ్డి



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి నిన్న హాజరైన సంగతి తెలిసిందే. విచారణ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ జగన్ కోటరీ గురించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

## విజయనగరం జిల్లా పోలీస్ స్టేషన్ లో శ్రీరెడ్డి

- చంద్రబాబు, పవన్, లోకేశ్ లపై దారుణ వ్యాఖ్యలు చేసిన శ్రీరెడ్డి
- శ్రీరెడ్డిపై కేసు నమోదు చేసిన పోలీసులు
- పూసపాటిరేగ పోలీస్ స్టేషన్ కు వచ్చిన శ్రీరెడ్డి

వివరాలు 2లో..



## ఆఫ్ఘనిస్థాన్ లో భూకంపం... భారత్, పాక్ లోనూ ప్రకంపనలు



- ఆఫ్ఘనిస్థాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం నమోదు
- ఉత్తర భారత్‌లోని ఢిల్లీ, జమ్మూకశ్మీర్‌లో ప్రకంపనలు
- పాకిస్థాన్‌లో పలు ప్రాంతాల్లో కంపించిన భూమి

పెన్ పవర్ డెస్క్: మధ్యాహ్నం ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం ఉత్తర భారతదేశంపైనా పడింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు స్వల్ప భయాందోళనలకు గురయ్యారు. అయితే, భారత్‌లో ఎక్కడా ఆస్తి లేదా ప్రాణ

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లోని నిమ్స్ అత్యవసర విభాగంలో మంటలు

- ఐదో అంతస్తులో మంటలు కిటికీల నుంటి దట్టమైన పొగలు
- కిటికీ నుంచి దట్టమైన పొగలు రావడంతో బయటకు పరుగు
- మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది




పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్, నిమ్స్ ఆసుపత్రి అత్యవసర విభాగంలో అగ్ని ప్రమాదం జరిగింది. అత్యవసర విభాగంలోని ఐదో అంతస్తులో మంటలు వచ్చాయి. కిటికీల నుంచి దట్టమైన పొగలు బయటకు రావడంతో ఆసుపత్రిలో ఉన్న వారు అందరూ బయటకు పరుగు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మిథున్ రెడ్డిని 8 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

- ఏపీలో లిక్కర్ స్కాం ప్రకంపనలు
- విచారణ ముమ్మరం చేసిన సిట్
- మిథున్ రెడ్డిని పలు కోణాల్లో ప్రశ్నించిన సిట్



పెన్ పవర్ డెస్క్:ఏపీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన మద్యం విధానం, ధరల నిర్ణయం, బ్రాండ్ల ఎంపిక, మద్యం సరఫరాదారులతో కుమ్మక్కు వంటి ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది.

వివరాలు 2లో..

## ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు హైదరాబాద్ హైడ్రా షాక్

### కొండాపూర్ లోని ఫామ్ హౌస్ కూల్చివేత




పెన్ పవర్ డెస్క్:హైడ్రా దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది హైడ్రా.. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం

వివరాలు 2లో..

## నిద్ర మొహం బైడెన్... అమెరికా చరిత్రలోనే అత్యంత చెత్త ప్రెసిడెంట్

- మాజీ అధ్యక్షుడు బైడెన్‌పై ట్రంప్ తీవ్ర విమర్శలు
- లక్షల మంది నేరస్థులు దేశంలోకి వచ్చారని ఆరోపణ
- వారిలో హంతకులు, డ్రగ్ డీలర్లు, ఖైదీలున్నారని ట్రంప్ వ్యాఖ్య
- నేరస్థులను బయటకు పంపడమే తన పని అని స్పష్టం
- MAGA నినాదాన్ని పునరుద్ఘాటించిన ట్రంప్

పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్... మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై, ఆయన అనుసరించిన వలస విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నిద్ర మొహం బైడెన్ అసమర్థ పాలన, లోపభూయిష్టమైన సరిహద్దు విధానాల

వివరాలు 2లో..




## కొనసాగుతున్న ఉపరితల ద్రోణి... ఏపీకి వర్ష సూచన

- మహారాష్ట్ర నుంచి తమిళనాడు వరకు ద్రోణి
- సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతున్న ద్రోణి
- ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు



పెన్ పవర్ డెస్క్:ఉత్తర మధ్య మహారాష్ట్ర నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఈ ద్రోణి తెలంగాణ, కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొనసాగుతోంది. సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో

వివరాలు 2లో..

## వ్యభిచారం కేసు పెడతానని కృష్ణవేణిని సీఐ బెదిరించారు

- వెంకయ్యనాయుడు, లోకేశ్ పై కృష్ణవేణి అనుచిత పోస్టులు
- గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ లో ఉన్న కృష్ణవేణి
- కృష్ణవేణి పట్ల దాచేపల్లి సీఐ దారుణంగా వ్యవహరించారన్న అంబటి

వివరాలు 2లో..



## కుట్రలు, కుతంత్రాలతో విశాఖ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు

- మేయర్ ను కూటమి ప్రభుత్వం అప్రజాస్వామికంగా గద్దె దించిందన్న కన్నబాబు
- కూటమి పాలనలో అధర్మం రాజ్యమేలుతోందని విమర్శ
- విలువలు లేని వ్యక్తి చంద్రబాబు అని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కూటమి ఖూనీ చేసిందని వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు అన్నారు. కుట్రలు, కుతంత్రాలతో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారని విమర్శించారు. యాదవ మహిళకు మేయర్ పదవిని జగన్ ఇచ్చారని... ఆమెను అప్రజాస్వామికంగా కూటమి ప్రభుత్వం గద్దె దించిందని మండిపడ్డారు. చావుబతుకుల మధ్య కూటమి సర్కార్ మ్యాజిక్ ఫిగర్ కు చేరుకుందని కన్నబాబు ఎద్దేవా చేశారు. కూటమి పాలనలో అధర్మం రాజ్యమేలుతోందని అన్నారు

వివరాలు 2లో..

## మజ్లిస్ పార్టీని గెలిపిస్తే వారిని పాతరేస్తాం

- మజ్లిస్‌ను గెలిపించేందుకే బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉంటోందని వ్యాఖ్య
- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని ఆరోపణ
- ఓటింగ్‌లో పాల్గొనకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించినట్లేనని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపిం చేందుకే బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉంటోందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. భాగ్యనగరంలో మజ్లిస్ పార్టీని గెలిపిస్తే బీఆర్ఎస్ పార్టీని పాతరేస్తామని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జవాబు జగన్ చెప్పాల్సిందే.. ఇలా అయితే ఎవరుంటారు పార్టీలో?

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మాటలను చూస్తుంటే ఒక్కటి మాత్రం అర్థం అవుతుంది. ఈ పరిస్థితిని జగన్ చేజేతులానే తెచ్చుకుంటున్నారు. నమ్మకమైన వారిని కూడా స్వయంగా జగన్ దూరం చేసుకుంటున్నారు. విజయసాయిరెడ్డి చెప్పే విషయాల్లో నిజాయితీ కనిపిస్తుంది. ఎందుకంటే సాయిరెడ్డి జగన్ పై ఎలాంటి దూషణలు చేయడం లేదు. అలాగే మద్యం కుంభకోణం విషయంలో డబ్బులు చేతులు మారాయన్న విషయం కూడా తనకు తెలియదనే సిట్ అధికారులకు చెప్పినట్లు తెలిసింది. అయితే రాజ్ కసిరెడ్డిపైనే ఆయన అక్కసు అంతా వెళ్లగక్కినా, జగన్ మాత్రమే కాదు ఆయన చుట్టూ ఉన్న కోటరీపైనే విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కావాలని తప్పుదోవ పట్టిస్తూ...**

జగన్ ను కొందరు కావాలని తప్పుదోవ పట్టించేలా వ్యవహరించారని అంటున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల నుంచి తనను జగన్ దూరం పెడుతున్నారని ఆయన చెబుతున్న మాటల్లో వాస్తవముంది. ఎందుకంటే అప్పటి వరకూ ఉత్తరాంధ్ర కో–ఆర్డినేటర్ గా ఉన్న విజయసాయిరెడ్డిని తప్పించి వైవీ సుబ్బారెడ్డికి బాధ్యతలను అప్పగించడంతోనే అందరికీ అర్థమయింది. దీంతో పాటు సాయిరెడ్డితో జగన్ అనుబంధాన్ని కట్ చేయడానికి అనేక మంది గత ఐదేళ్లలో కీలకంగా పనిచేశారన్నది కూడా వాస్తవమే. నిజానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ వరకూ విజయసాయిరెడ్డి కేవలం ఆడిటర్ గా మాత్రమే కాకుండా సొంత ఇంట్లో సభ్యుడిగా వ్యవహరించారు.

**నమ్మకమైన వారికే...**

జగన్ తో పాటు పదహారు నెలలు జైలుకు కూడా వెళ్లి వచ్చారు. జగన్ అధికారంలో లేనప్పుడు, ఉన్నప్పుడు సాయిరెడ్డి జగన్ మీద ఈగ వాలనిచ్చే వారు కాదు. అలాగే ప్రత్యర్థి పార్టీలపై సోషల్ మీడియాలో ఒక రేంజ్ లో ధ్వజమెత్తేవారు. సాయిరెడ్డి జగన్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో కూడా ఎక్కువ సార్లు సీఎం క్యాంప్ కార్యాలయంలో కూడా కనిపించే వారు కాదు. జగన్ తనకు ఢిల్లీలో అప్పగించిన బాధ్యతలను పూర్తి చేయడం వరకు మాత్రమే ఆయన పరిమితమయ్యారు. నాడు బీజేపీతో సంబంధాలు మంచిగా కొనసాగేలా సాయిరెడ్డి ఢిల్లీలో ఉండి పనులు చక్కబెట్టేవారు. ఒకరకంగా జగన్ ఐదేళ్ల పాటు ఢిల్లీ విషయాలను సాయిరెడ్డి మర్చిపోయేటట్లు చేశారు.

**సాధారణ నేతల పరిస్థితి ఏంటి?**

అలాంటి సాయిరెడ్డిని జగన్ దూరం చేసుకోవడం స్వయం కృతాపరాధం కాదా? జగన్ ఇక ఎవరిని నమ్ముతారు? తనంటే ఇష్టపడేవారిని, ప్రేమించే వారిని అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పుడు మాటలు విని దూరం చేసుకుంటే ఇక ఆయనకు ఎవరు మద్దతుగా నిలుస్తారు. కొన్నేళ్ల నుంచి నమ్మిన వ్యక్తినే జగన్ దూరం చేస్తే ఇక సాధారణ నేతల పరిస్థితి ఏంటని ఎవరికైనా ఆలోచన రాకమానదు. అందుకే జగన్ ఆలోచన కరెక్ట్ కాదు. ఇప్పుడు కోటరీ వాళ్లను కూడా దూరం చేయరని గ్యారంటీ ఏముంది? అందుకే జగన్ కు అందరూ దూరమవుతున్నారు. సొంత బంధువైన బాలినేని వంటి వారు మాత్రమే దూరమయితే ఇక మామూలు రాజకీయ నేతల మాటేమిటన్న సందేహం సహజంగా వైసీపీలో కొనసాగే నేతల్లో కలుగుతుంది. దీనికి జవాబు జగన్ చెప్పాల్సిందే.

# వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చక్రం తిప్పింది విజయసాయే

- మొదటి పేజీ తరువాయి

కోటరీ వల్ల తాను చాలా ఇబ్బంది పడ్డానని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డికి వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

వైసీపీ నుంచి వెళ్లిపోయిన తర్వాత పార్టీపై ఏదోరకంగా అభియోగాలు మోపాలని విజయసాయి చూస్తున్నారని సుబ్బారెడ్డి అన్నారు. ఆయన చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు చక్రం తిప్పింది విజయసాయేనని... పార్టీలో కోటరీ ఉందో, లేదో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. కోటరీ నడిపింది ఎవరో ఆయనకు తెలియదా? అని అడిగారు.

వైసీపీలో నెంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పడిపోయానని విజయసాయి అన్నారని... పార్టీలో నెంబర్ 2 అనేదే లేదని నెంబర్ వన్ నుంచి 100 వరకు అన్నీ జగనేనని సుబ్బారెడ్డి చెప్పారు.

వైసీపీ హయాంలో ఎలాంటి స్కాములు జరగలేదని... తమ పార్టీ నేతలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని విమర్శించారు. లిక్కర్ స్కామ్ అంటూ కొందరిని భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అన్నింటిపైనా న్యాయపోరాటం చేస్తామని చెప్పారు.

# విజయనగరం జిల్లా పోలీస్ స్టేషన్ లో శ్రీరెడ్డి

**పెన్ పవర్ డెస్క్:** నటి శ్రీరెడ్డిని విజయనగరం జిల్లా పూసపాటిరేగ పోలీసులు విచారిస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై దారుణమైన వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన శ్రీరెడ్డి ఈరోజు పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరయింది. విచారణకు హాజరు కావాలంటూ పోలీసులు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆమె పోలీస్ స్టేషన్ కు వచ్చింది. పీఎస్ కు వచ్చిన ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో శ్రీరెడ్డి అడ్డూఅదుపు లేకుండా చెలరేగిపోయింది. మహిళ అనే విచక్షణ కూడా లేకుండా సోషల్ మీడియా వేదికగా బండ బూతులు

మాట్లాడింది. అయితే ఎన్నికల్లో కూటమి గెలిచిన వెంటనే ఆమె స్వరం మార్చింది. తనను క్షమించాలని, ఇకపై రాజకీయాల గురించి మాట్లాడనని ఆమె వేడుకుంది. 'నారా లోకేశ్ అన్నయ్యా క్షమించండి' అంటూ బహిరంగంగా క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఆమెపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న కూటమి కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆమెపై కేసు నమోదు చేసిన పోలీసులు... విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. దీంతో ఆమె విచారణకు హాజరయ్యారు.

# మిథున్ రెడ్డిని 8 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

- మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో పలువురు కీలక వ్యక్తులను విచారిస్తోంది.

ఈ క్రమంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిట్ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డిని, అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ముఖ్యంగా కొన్ని డిస్టిలరీలకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చేసిన కొనుగోళ్లు... రాజ్ కసిరెడ్డితోనూ, ఆయన అనుచరులు చాణక్యరాజ్, అవినాశ్ రెడ్డిలతో ఉన్న సంబంధాలపైనా మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. వారితో ఆర్థిక లావాదేవీలపైనా కూపీ లాగే ప్రయత్నం చేశారు. అయితే మిథున్ రెడ్డి కొన్ని ప్రశ్నలకే సమాధానం చెప్పినట్టు సమాచారం. విచారణ అనంతరం మిథున్ రెడ్డి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి, దానిపై ఆయన సంతకాన్ని తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు మిథున్ రెడ్డిని న్యాయవాది సమక్షంలో విచారించారు.

# వ్యభిచారం కేసు పెడతానని కృష్ణవేణిని సీఐ బెదిరించారు

**పెన్ పవర్ డెస్క్:** భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి నారా లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటి కృష్ణవేణి ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ లో ఉన్న సంగతి తెలిసిందే. జైల్లో ఉన్న కృష్ణవేణిని ములాఖత్ ద్వారా వైసీపీ నేతలు అంబటి రాంబాబు, దొంతిరెడ్డి వేమారెడ్డి, పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులు కలిశారు. అనంతరం మీడియాతో అంబటి రాంబాబు మాట్లాడుతూ... పాలేటి కృష్ణవేణి పట్ల దారుణంగా వ్యవహరించిన దాచేపల్లి సీఐ పొన్నూరు భాస్కర్ పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాయంత్రం 5 గంటలకు కృష్ణవేణిని హైదరాబాద్ లో అరెస్ట్ చేసి దాచేపల్లికి తీసుకెళ్లారని... మరుసటి రోజు ఉదయం వరకు స్టేషన్ లోనే ఉంచి కనీసం ఆహారం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

కృష్ణవేణి పట్ల

సీఐ భాస్కర్ అసభ్యకరంగా మాట్లాడారని అంబటి అన్నారు. వైసీపీ నేతల పేర్లు చెప్పమని కృష్ణవేణిని హింసించారని... చెప్పినట్టు వినకపోతే కృష్ణవేణి భర్తపై గంజాయి కేసు పెడతానని బెదిరించారని మండిపడ్డారు. కృష్ణవేణిపై వ్యభిచారం కేసు కూడా పెడతానని భయపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే వ్యభిచారం కేసు పెడతానని బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆఫ్ఘనిస్థాన్ లో భూకంపం... భారత్, పాక్ లోనూ ప్రకంపనలు

- మొదటి పేజీ తరువాయి

నష్టం జరిగినట్లు తక్షణ సమాచారం లేదు. ఇదే సమయంలో పాకిస్థాన్‌లోనూ భూమి కంపించింది. భారత జాతీయ భూకంప అధ్యయన కేంద్రం (National Center for Seismology – NCS) వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12:17 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఉత్తర భారతదేశంలోని ఢిల్లీ–ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూమి కొద్దిసేపు కంపించింది. శ్రీనగర్‌లోని ఒక కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి మాట్లాడుతూ, "నేను కూర్చున్న కుర్చీ కదలడంతో భూమి కంపించినట్లు గ్రహించాను" అని తెలిపారు. ప్రకంపనలతో కొద్దిసేపు ఆందోళన నెలకొన్నప్పటికీ, భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదని, పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిసింది. కాగా, పాకిస్థాన్‌లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:47 గంటలకు 5.9 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు పాకిస్థాన్ నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ (%చీుీవీజ%) పేర్కొంది. దీని భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్–తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో, భూమికి 94 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండి,

పెషావర్ నగరాలతో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని లోయర్ దిర్, బజౌర్, మలకంద్, నౌషెరా, దిర్ బాల, షబ్కదర్, మొహమండ్ వంటి పలు ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, పాకిస్థాన్‌లో కూడా ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. పాక్ లోని ఈ ప్రాంతంలో వారం రోజుల వ్యవధిలో భూకంపం రావడం ఇది రెండోసారి. గత శనివారం కూడా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, పంజాబ్ ప్రావిన్స్‌లలోని కొన్ని ప్రాంతాల్లో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ భూకంపాల ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాగా, 2005లో సంభవించిన భారీ భూకంపం 74,000 మందికి పైగా ప్రాణాలను బలితీసుకుంది.

# మజ్లిస్ పార్టీని గెలిపిస్తే వారిని పాతరేస్తాం

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, విప్ ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కేటీఆర్ ప్రకటనపై రాజాసింగ్ స్పందించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని ప్రకటించడంతో బీఆర్ఎస్ బండారం బట్టబయలు అయిందని రాజాసింగ్ అన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్ర పన్నాయని ఆరోపించారు. ఈ మూడు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని అన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే వారి రాజకీయ భవిష్యత్తు ఖతమైనట్లే అని రాజాసింగ్ అన్నారు. ఓటింగ్‌లో పాల్గొనకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేటర్లు అంతరాత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## కొనసాగుతున్న ఉపరితల ద్రోణి... ఏపీకి వర్ష సూచన

- మొదటి పేజీ తరువాయి

ఉపరితల ద్రోణి విస్తరించి ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. కాగా, ద్రోణి ప్రభావంతో కోస్తాంధ్రలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడతాయని, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ సంస్థ పేర్కొంది. రాయలసీమలోనూ ఇదే తరహాలో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ నెల 25 వరకు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని తెలిపింది. కాగా, ఏపీలో రాగల 4 రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని, ఆ తర్వాత స్వల్పంగా తగ్గవచ్చని ఐఎండీ వివరించింది.

## విజయసాయి ఒక బట్టేబాజ్... త్వరలోనే అతడి చరిత్ర మొత్తం చెబుతా

- మొదటి పేజీ తరువాయి

ముందుకు వచ్చి విజయసాయి వ్యవహారంతో సహా అన్ని విషయాలు చెబుతానని వెల్లడించారు. కాగా, సిట్ నోటీసులకు తాను స్పందించానని రాజ్ కసిరెడ్డి వెల్లడించారు. నోటీసులపై తన న్యాయవాదులను సంప్రదించగా, సిట్ మిమ్మల్ని సాక్షిగా పేర్కొంటోందని, అయితే అరెస్ట్ చేసే అవకాశముందని వారు చెప్పారని వివరించారు. తనకు సిట్ రెండుసార్లు నోటీసులు ఇచ్చిందని కసిరెడ్డి ఆడియోలో అంగీకరించారు. మొదటి నోటీసు తాను లేని సమయంలో తన తల్లికి ఇచ్చారని, రెండో నోటీసు మెయిల్ ద్వారా పంపి మరుసటి రోజే విచారణకు రమ్మన్నారని తెలిపారు. విచారణకు సహకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అయితే తనను ఎందుకు విచారణకు పిలుస్తున్నారో స్పష్టం చేయాలని సిట్ ను కోరినట్లు తెలిపారు.

## ఇంతకీ రాజ్ కసిరెడ్డి ఎక్కడ...?

- మొదటి పేజీ తరువాయి

లభించకుండా ఉండేందుకు నిరంతరం ప్రాంతాలు మారుస్తూ ఇక్కడే రహస్య ప్రదేశంలో తలదాచుకున్నారని పోలీసులు భావిస్తున్నట్టు తెలుస్తోంది. సిట్ దర్యాప్తు ముమ్మరం.. సోదాలు, పత్రాల స్వాధీనం మరోవైపు సిట్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కసిరెడ్డి కోసం హైదరాబాద్‌లోని 15 ప్రాంతాల్లో ఆయన బంధువులు, స్నేహితుల ఇళ్లతో పాటు, ఆయన పెట్టుబడులు పెట్టినట్లు భావిస్తున్న అరిటా హాస్పిటల్స్, ఈడీ క్రియేషన్స్ వంటి సంస్థలపై దాడులు నిర్వహించారు. 2019 నుంచి 2024 మధ్య జరిగిన లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. విజయసాయి రెడ్డి ప్రస్తావించిన నలుగురు వ్యక్తులతో పాటు, ఆయా సంస్థల డైరెక్టర్లకు సోమవారం నుంచి నోటీసులు జారీ చేసి, పెట్టుబడుల మూలాలపై విచారించాలని సిట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కసిరెడ్డి ఆడియో సందేశం ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై కూడా సిట్ ఆరా తీస్తోంది.

## నిద్ర మొహం బైడెన్... అమెరికా చరిత్రలోనే అత్యంత చెత్త ప్రెసిడెంట్

- మొదటి పేజీ తరువాయి

కారణంగా లక్షలాది మంది నేరస్థులు అమెరికాలోకి ప్రవేశించారని ట్రంప్ ఆరోపించారు. తాజాగా చేసిన వ్యాఖ్యలలో, ట్రంప్ బైడెన్‌నుద్దేశించి ఘాటు పదజాలం ఉపయోగించారు. "అమెరికా చరిత్రలోనే అత్యంత చెత్త అధ్యక్షుడైన జో బైడెన్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది నేరస్థులను మన దేశంలోకి అనుమతించారు" అని పేర్కొన్నారు. ప్రమాదకరమైన, అనాలోచిత 'బహిరంగ సరిహద్దు' (Open Border) విధానం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. దేశంలోకి వచ్చిన వారిలో చాలామంది హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారులు ఉన్నారని, ప్రపంచంలోని అనేక జైళ్లు, మానసిక వైద్యశాలల నుంచి విడుదలైన వ్యక్తులు కూడా ఉన్నారని ట్రంప్ ఆరోపించారు. "ఈ హంతకులు, దుండగులను ఇక్కడి నుంచి పంపించివేయడం నా పని. దానికోసమే నన్ను ప్రజలు ఎన్నుకున్నారు... ఇలా చేయక తప్పడంలేదు, నన్ను క్షమించండి" అని ట్రంప్ స్పష్టం చేశారు. తన మద్దతుదారులను ఉద్దేశిస్తూ, 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' (MAGA) నినాదాన్ని కూడా ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు

## ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు హైదరాబాద్ హైడ్రా షాక్

- మొదటి పేజీ తరువాయి

( ఏప్రిల్ 19 ) కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు తెలిపారు అధికారులు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. సర్వే నంబర్ 79లో ఉన్న 39 ఎకరాల్లో ఉన్న కమర్షియల్ షెడ్లను కూల్చేశారు హైడ్రా అధికారులు. ఈ క్రమంలో కూల్చివేతలు అడ్డుకునేందుకు ప్రయత్నించారు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కుటుంబసభ్యులు. పోలీసు బందోబస్తు మధ్య ఫామ్ హౌస్ కూల్చివేతలు చేపట్టారు అధికారులు. సర్వే నంబర్ 79లో ఎలాంటి నిర్మాణంకు చేపట్టవద్దని బోర్డు ఏర్పాటు చేశారు అధికారులు.

## కుట్రలు, కుతంత్రాలతో విశాఖ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు

- మొదటి పేజీ తరువాయి

. కూటమి నేతలకు గెలిచే బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానం పెట్టారని... కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి గెలిచారని దుయ్యబట్టారు. విలువలు, విశ్వసనీయత లేని వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. కూటమిని తట్టుకుని నిలబడ్డ వైసీపీ కార్పొరేటర్లకు చేతులెత్తి మొక్కుతున్నామని అన్నారు.

# మండలంలో సువార్త సమైక్య ర్యాలీ

**కాజులూరు,పెన్‌పవర్,ఏప్రిల్ 19:**మండల పరిధిలోని ఫెలోషిప్ పాస్టర్స్ ఆధ్వర్యంలో శనివారం మండల వ్యాప్తంగా సువార్త సమైఖ్య భారీ ర్యాలీ నిర్వహించారు. కోఆర్డినేటర్ ఎం.జోయెల్ రాజు ఆధ్వర్యంలో గొల్లపాలెం తిరుమల ఫంక్షన్ హాల్ వద్ద రన్ ఫర్ జీసస్ ర్యాలీ కార్యక్రమాన్ని బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి ప్రారంభించారు.అంతకు ముందు తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఫెలోషిప్ పాస్టర్స్ ముందుగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం గొల్లపాలెం ఫంక్షన్ హాల్ నుంచి ఆర్యవటం, చేదువాడ , కాజులూరు తదితర గ్రామాల మీదుగా కుయ్యేరు వరకు సువార్త సమాఖ్య ర్యాలీ నిర్వహించారు. జయహో ఏసు లేచి యున్నాడు అంటూ జీసస్ పాటలు పాడుతూ,సువార్త చాటుతూ ర్యాలీ కొనసాగింది.

ఈకార్యక్రమంలో కాజులూరు మండలం ఫెలోషిప్ పాస్టర్స్ ఎం.జోయెల్ రాజు,రాజ్‌కమల్, బల్లీగ్రహం, ఆశీర్వాదం,క్రైస్తవ సోదరీమణులు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి





## కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఏప్రియల్ 19: నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసే క్రమంలో సాంకేతిక నిపుణుల అధ్వర్యంలో అధికారులతో కూడిన ఎక్సపెర్ట్ కమిటి క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఆ మేరకు త్వరితగతిన పనులను పూర్తి చేసేందుకు సాంకేతిక పరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలియ చేశారు.

శనివారం కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఇరిగేషన్, రెవిన్యూ, వ్యవసాయ అధికారులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. రూ.10 వేల కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్ట్ వలన తూర్పు గోదావరి జిల్లాకు ఎంతో ప్రయోజనం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే సమన్వయ శాఖల, సాంకేతిక నిపుణులతో కూడిన అధికారుల బృందం వాస్తవ పరిస్థితిని అంచనా వేసి నివేదిక అందచెయ్యాలని తెలిపారు. ఇందుకు సాంకేతిక పరమైన అంశాలపై సమగ్ర నివేదిక అంద చెయ్యాలని పేర్కొన్నారు. ఆర్డీవో, రైల్వే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇరిగేషన్ ఎస్ఈ, జిల్లా వ్యవసాయ అధికారులతో సమీక్ష చేస్తూ, అభిప్రాయాలు పరస్పరం అందిపుచ్చుకోవడం, నోడల్ ఏజెన్సీస్ బృందం సభ్యులతో చర్చించి, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఎర్ర కాలువ వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రమాదం నేపథ్యంలో పరిష్కారం కోసం అధికారులు ఇచ్చే సూచనలను అనుసరించి జిల్లా మంత్రితో చర్చించి, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వంకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కొవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత, ఇరిగేషన్ ఎస్ఈ కే.గోపీనాథ్, ఈఈ ఎం.సుబ్రమణ్యం, ఎర్రకాలువ డిఈ కే.రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర అభివృద్ధితో పాలకొల్లును అగ్రస్థానంలో నిలుపుతా : రాష్ట్ర మంత్రి నిమ్మల



**ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కృషి**

**రూ.1.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి నిమ్మల**

**పెనుమంత్ర (పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ -19:** సమగ్ర అభివృద్ధితో పాలకులు నియోజవర్గాన్ని అగ్రస్థానంలో నిలుపుతానని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పాలకొల్లులో శనివారం రూ. 1.2 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పదో వార్డు జి ప్లస్ వన్ కాలనీలో 40 లక్షలతో మంచినీటి సరఫరా పైపులైన్ పనులకు, 9వ వార్డు ఆదిత్య కాలనీలో 8.30 లక్షలతో సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 40 లక్షలతో సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు, 31వ వార్డు క్రిస్టియన్ పేటలో 14.5 లక్షలతో సిమెంట్ రోడ్ నిర్మాణ పనులకు కుటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. పశువుల ఆసుపత్రి ప్రాంతంలో 15 లక్షలతో డాగ్ స్టెరిలైజేషన్ షెడ్డు, ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో మంత్రి రామానాయుడుకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చి దీవించారు. ఈ కార్యక్రమాల సందర్భంగా మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు పట్టణంలో రూ 240 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టగా జగన్ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులు జరగకపోగా అభివృద్ధిని ఇరవై ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లారన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్నామని పనులన్నీ పూర్తయితే సమగ్ర అభివృద్ధితో అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. టిడ్కో గృహాల కాలనీ ప్రాంతంలో నరసాపురం ప్రధాన కాలవపై రెండు కోట్లతో కాలిబాట వంతెన నిర్మిస్తున్నామని, 50 లక్షలు నిధులు ఉంటే ఇరిగేషన్ నుంచి మరో కోటి 50 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో వంద పడకల ఆసుపత్రికి 12.60 కోట్లు నిధులు తీసుకొస్తే సంవత్సరం లో పూర్తి కావలసిన పనులు గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్లలో పూర్తి కాలేదన్నారు. జరిగిన పనుల్లోనూ నాణ్యత ప్రమాణాలు పాటించలేదన్నారు. మళ్లీ ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రి భవన పనులతో పాటు ఎన్టీఆర్ కళాక్షేత్రం, అంబేద్కర్ భవనం, గౌడ శెట్టిబలిజ సామాజిక భవనం, ముస్లిం షాదీ ఖానా, రామగుండం, అంబేద్కర్ ఉద్యానవనాలు, కైలాస వనం తదితర అభివృద్ధి పనులన్నిటిని పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజల కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు,ఎర్రం శెట్టి పద్మారావు, జక్కంపూడి కుమార్, సెదగం సురేంద్ర, బత్తుల మేరీ నిర్మల కుమారి, ఆనంద్, పిసిని రాము, బిరుదుకోట శేఖర్, మల్లంపల్లి పకీర్ బాబు, ధనాన్ని సూర్య ప్రకాష్, సబ్బితి వెంకటరెడ్డి, కిలారి రామారావు, పొట్నూరి శ్రీనివాసరావు, మండ అవినాష్, కొండేటి నరేష్, పీతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులపై సమీక్ష..**

పట్టణంలో జరుగుతున్నది అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో మంత్రి రామానాయుడు సమీక్ష నిర్వహించారు. స్థానిక క్రిస్టియన్ పేటలో ప్రజల మధ్య నిర్వహించిన ఈ సమీక్షలో అధికారుల నుంచి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతంగా పూర్తిచేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎక్కడ లోపం జరిగినా క్షమించేది లేదని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు.

# అధికారులపై వేధింపులకు మానుకోవాలి

**కూటమి నాయకులకు వైసీపీ నాయకుల హితవు**



**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 19:**అటవీ శాఖ అధికారులపై కూటమి నాయకుల వేధింపులు మానుకోవాలని వైసిపి నాయకులు వైస్ ఎంపీపీ గంగాదేవి ఎంపీటీసీ కనక లక్ష్మి డిసిసిబి మాజీ డైరెక్టర్ ఎజ్జు వెంకటేశ్వరరావు వైసిపి ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు టి ప్రకాష్ సూచించారు శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ భూములలో గల చెట్లను తుప్పలను కొట్టుకొని వ్యవసాయ భూమి అభివృద్ధి చేసుకుంటున్నారని అటువంటి ప్రదేశాల్లో ఉన్న కలపను ఫోటోలు తీసి అక్రమ రవాణా జరిగిపోతుందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేకపోవడంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తున్నారని వారు అన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చాలని అధిష్టానం పై ఒత్తిడి తీసుకురాగా వైసిపి నాయకులను లక్ష్యంగా చేసుకుని టిడిపి నాయకులు వేధింపులకు దిగుతున్నారన్నారు. ఇటీవల గంగవరంలో ఎమ్మెల్సీ అనంతబాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి మంచి స్పందన వచ్చిందని ఇది చూసి ఓర్వలేక కూటమి నాయకులు తప్పుడు ప్రచారాలకు కోరుకుంటున్నారని వారు అన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలు నిర్వహించే కూటమి నాయకులకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని వారు అన్నారు. విలేకరుల సమావేశంలో సర్పంచ్లు కామరాజు దొర, మరిడమ్మ ,లక్ష్మి ,వైసిపి నాయకులు ఏసు , బాబ్జి, అప్పారావు తదితరులు ఉన్నారు.

# చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.





- వైసీపీ విజయమే లక్ష్యంగా పని చేయాలి.
- వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 19:** రాష్ట్రంలో వైసిపి పాలనలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించడంతో పాటు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేద్దామని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం చింతలూరు, శరభవరం,గ్రామాల తోపాటు ఏలేశ్వరం మండలం అప్పన పాలెం, తిరుమాలి గ్రామాలకు చెందిన

నూతనంగా పదవులు పొందిన పలువురు వైసీపీ నాయకులు శనివారం ముద్రగడ స్వగృహంలో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో వైయస్ జగన్ మెహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడమే కాకుండా,కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంజారాసంస్కర్తసేవాలాల్మహారాజ్ ను, ఆధ్యాత్మికగురువుహాథిరాంబాబాజీలను ప్రభుత్వంవిస్మరించడమా?

**టీ నర్సాపురం, పెన్ పవర్, ఏప్రియల్ 19 :** 2025 ఏడాదిలో ప్రముఖుల జయంతుల్ని, వర్ధంతుల్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలుగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇటీవల జారీ చేసింది. ఈ జాబితాలో బంజారా సంస్కర్త సేవాలాల్ మహారాజ్ జయంతిని, ఆధ్యాత్మిక గురువు హాథిరాం బాబాజీ వర్ధంతిలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక కార్యక్రమాలుగా గుర్తించడంలో విస్మరించినందుకు బంజారా భజరంగీ భేరి సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని శనివారంజిల్లా నాయకులు నాగరాజు నాయక్, శ్రీనివాస్ నాయక్, కృష్ణా నాయక్, వేణు నాయక్ గుర్తు చేశారు.శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుత్తి నందు జన్మించి ప్రపంచవ్యాప్తంగాకోట్లాదిమందిబంజారాలచేతమహనీయపురుషుడిగా ఆరాధించబడుతున్నారు. సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15వ తేదీని అధికారిక కార్యక్రమంగా గుర్తించడంతోపాటు, కలియుగ దైవం వేంకటేశ్వర స్వామితో పాచికలాట ఆడిన వాడు. తిరుమల తిరుపతిని ప్రపంచంలోనే సంపద కలిగిన ఉన్నతమైన దేవాలయంగా తీర్చిదిద్దిన వాడు. ఏడుకొండల పైనే జీవ సమాధి అయిన హాథిరాం బావాజీ బర్సి ఉత్సవాన్ని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలి. ఈ మహనీయులు చేసిన త్యాగాలను రేపటి తరానికి తెలియజేయడానికి పాఠ్యాంశాలలో వారి జీవిత చరిత్రలను చేర్చాలని అన్నారు.





వెనుకబడిన అణగారిన గిరిజన జాతులసంస్కృతిని, చరిత్రను, మహనీయులను గుర్తించి గౌరవించడంలో ప్రభుత్వ సాంస్కృతిక శాఖ నిర్లక్ష్యం, వివక్షత, అణిచివేత స్పష్టంగాకనబడుతున్నాయి.రాష్ట్రంలోని అన్నీ సామాజిక, ప్రజా సంఘాలను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంప్రదించి అధికారికంగా ప్రభుత్వం చేసే ప్రముఖుల జయంతుల, వర్ధంతుల గత జాబితాను సవరించి, తిరిగినూతన జాబితానువిడుదలచేయాలనికోరారు.శ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీ హాతిరాం బావాజీ లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, గౌరవించే వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బంజారా సంఘాలు నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాకారమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం : రాష్ట్ర మంత్రి నిమ్మల



**పారిశుధ్య కార్మికులతో మమేకమై పార, పలుగు పట్టిన మంత్రి నిమ్మల**

**చంద్రబాబు పిలుపుతో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్ర కార్యక్రమం పాల్గొన్న మంత్రి**

**పెనుమంత్ర (పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్-19:**

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాకారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర జలవంద్రుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి రామానాయుడు స్వయంగా పారిశుధ్య పనులు చేపట్టారు. పారిశుధ్య కార్మికులతో మమేకమై పార, పలుగు పట్టి పనిచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పాల్గొన్నారు. పాలకొల్లు పట్టణ పరిధిలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ సమీప తాగు, సాగు నీరు అందించే పంట కాలువ పొడవునా పేరుకుపోయిన చెత్త చెదారం, వ్యర్థ పదార్థాల గుట్టలను తొలగించే పనులు చేశారు. కార్మికులతో కలిసి ట్రాక్టర్లో ఎగుమతి చేశారు. మండు టెండను సైతం లెక్కచేయకుండా శరీరమంతా చెమటలు కారుతున్న మంత్రి రామానాయుడు పారిశుధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. అక్కడ ఉన్న చిన్నారులతోనే కొద్దిసేపు గడిపి స్వయంగా బిస్కెట్లను తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ



రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశుభ్రత కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, అధికారులు లతో ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఇచ్చిన పిలుపుని అందుకొని ప్రతి నెల మూడో శనివారం జరిగే కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా మెలగాలంటే మన శుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రత గా ఉండాలన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో మురికి ఆంధ్ర ప్రదేశ్ గా మారడంతోపాటు 80 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారన్నారు. ఆనాడు పట్టణ ప్రజలపై చెత్త పై పన్ను వేసినందునే జగన్కు చరమ గీతం పాడారని, నేడు ఆ చెత్తపై పనులు కుటమి ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెత్త ద్వారా సంపదను సృష్టించేలా స్వచ్ఛ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ కోసం కృషి ,పట్టుదలతో స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి రామానాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారధి, ఇతర అధికారులు, ఉద్యోగులు నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చినబాబు, ధనాని సూర్య ప్రకాష్, బిరుదు కోట సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పై విస్తృత ప్రచారం జరగాలి.

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మారాలి.
- కౌన్సిల్ లో ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 19:**కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ తో అందజేస్తున్న సోలార్ విద్యుత్ పై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశం లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తే విద్యుత్ ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రతి వినియోగదారుడు తమ ఇళ్ల పై వీటిని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. తను నాలుగేళ్ల క్రితమే తన ఇంటి పై దీన్ని ఏర్పాటు చేశానని విద్యుత్ బిల్లు ఆదా అవుతుందన్నారు. ముఖ్యం గా మునిసిపాలిటీ భవనం, టిడ్కో అపార్ట్మెంట్లు వద్ద ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని కోరారు. వాటర్ వర్క్స్ లో ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. దీనికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సైతం మద్దతు పలికారు. గతంలో వ్యక్తి గత మరుగుదొడ్ల పై సాక్షాత్ అప్పటి ప్రధాని వాజపేయి ప్రచారం చేశారని పేర్కొన్నారు. ఆ ప్రచారం ఫలించి ఇపుడు ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయన్నారు. అలాగే భవిష్యత్ తో విద్యుత్ అవసరాలు రెట్టింపు అవుతుందన్నారు. ఇప్పటి నుండి ప్రతి ఒక్కరూ సోలార్ ను వినియోగించాలని కోరారు. సబ్సిడీ తో బాటు బ్యాంక్ రుణాలు ఉంటాయన్నారు. ఎస్ సి ఎస్ టి లకు ఉచితంగా సోలార్ ఇస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడ్కో
వద్ద మోటర్ సైకిల్ పార్కింగ్ కు షెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కొందరు టెండర్ దారులు టెండర్ లు అన్ లైన్ లో వేసి పనులు చేయలేదని వారిని బ్లాక్ లిస్ట్ లో పెడుతూ తీర్మానం చేయాలని కోరారు. కొన్ని పనులకు సంబంధించి ఏడాది క్రితం టెండర్ ఖరారు కాగా అగ్రిమెంట్ చేయకుండా తాత్సారం చేసిన నలుగురు కాంట్రాక్టరు లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని కోరారు. మండపేట లోని మునిసిపల్ పాఠశాల పై కరాటే,యోగ,జిమ్ లు నిర్వహణ కు సంస్థలు ముందుకు వస్తే అక్కడ షెడ్డులు నిర్మించాలన్నారు.

## ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ నవధాన్యాల సాగుపై అవగాహన ర్యాలీ




**వై రామవరం,పెన్ పవర్, ఏప్రిల్ 19:** బండి గడ్డ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఖరీఫ్ యాక్షన్ ప్లాన్, పిఎండిఎస్ నవధాన్యాల సాగు పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అగ్రికల్చరల్ అసిస్టెంట్ కె.నవీన్ కుమార్ తెలిపారు .

మండలంలో చామగడ్డ పంచాయతీ బండి గడ్డ గ్రామంలో శనివారం రైతులకు పిఎండిఎస్ నవధాన్యాల సాగుపై, ఖరీఫ్ పంట యాక్షన్ ప్లాన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం సాగువలన కలిగే లాభాలను వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాణిక్యాల రెడ్డి, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, పంచాయతీ కార్యదర్శి,విఓఏ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

## మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం





**వై రామవరం,పెన్ పవర్, ఏప్రిల్ 19:** ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలో ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

ఆయన తెలిపిన సమాచారం ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలలో శనివారం కంప్యూటర్ లు, ఫైల్స్, ఆఫీస్ టేబుల్ శుభ్రం చేయుట, పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటిని శాస్త్రీయంగా తొలగించడం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ప్రతి పాఠశాలలోనూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం చేయడం జరిగిందని, కార్యక్రమం అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో పరిసరాలను శుభ్రపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో (పి ఆర్ అండ్ ఆర్ డి) శివకుమార్, ఏపీవో సాయిబాబా, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాలిపాడులో మూలన చేరిన ట్రై సైకిల్ లు




**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 19 :** మండలంలోని దాలిపాడు పంచాయితీలో తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సంపద సృష్టి కేంద్రాలకు తరలించాల్సిన ట్రై సైకిల్స్ మూలకు చేరాయని గ్రామస్తులు అంటున్నారు.

దాలిపాడు పంచాయతీ పరిధిలోని తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాలకు తరలించవలసిన ట్రై సైకిల్లు గత కొంతకాలం నుండి పాడైపోయాయని తెలిపారు. గతంలో రెండు ట్రై సైకిల్ లు ఇచ్చారని, వాటిని రిపేర్ చేయించడానికి సొమ్ములు లేక మూలకు చేరాయి అన్నారు. దాలిపాడు పంచాయతీకి కొత్త సైకిల్లు ఇవ్వలేదని తెలిపారు. ఈ కారణంగా చెత్తను సంపద సృష్టించే కేంద్రం కు తరలించకపోవడంతో నిరుపయోగంగా మారిందని అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి దాలిపాడు పంచాయతీకి చెత్త ను సేకరించేందుకు ట్రై సైకిల్స్ ఇప్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ద

## తోట త్రిమూర్తులు కు సత్కారం.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 19 :**వైసిపి పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు గా ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను
వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఆర్ టి యాక్ట్ అధ్యక్షులు 8వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ ఆద్వర్యంలో సత్కరించారు. మండపేట పురపాలక కార్యాలయం
లోని చైర్ పర్సన్ ఛాంబర్ లో ఆయన్ను సత్కరించారు. మందపల్లి రవికుమార్ మాట్లాడుతూ సమర్థుడైన తోట ను పార్టీ నియమించిందన్నారు. జిల్లా లో పార్టీ పునర్వైభవం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి, వైస్ చైర్మన్ వేగుళ్ళ నారయ్య బాబు,కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో.ఎంపిఎస్ హవా.

ఆల్ ఇండియా 387 ర్యాంక్.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 19 :** జె ఈ ఈ మెయిన్స్ - 2025 ఫలితాల్లో మండపేట ఎంపిఎస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ ఏడాది మెయిన్స్ ఫలితాల్లో ఎంపిఎస్ విద్యార్థులు జి. గంగా భవాని ఆల్ ఇండియా స్థాయి లో 387 ర్యాంకు సాధించింది. కె. సంపత్ రెడ్డి ఆల్ ఇండియా స్థాయి లో 398 వ ర్యాంకు సాధించారు. 14 లక్షల మంది పైగా
విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీ పరీక్షలో ఎంపిఎస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక శాతం మంది జేఈఈ అడ్వాన్స్ కు క్వాలిఫై అవ్వడం ఎంతో గర్వించదగ్గ విషయమని సంస్థ కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం అద్భుతమైన ఫలితాలు రాబట్టడం లో ఎంపిఎస్ కుఉన్న సత్తా అసమాన్యమైనదన్నారు. అనితర సాధ్యమైన విజయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థిని జి. గంగా భవాని మాట్లాడుతూ తనకు శిక్షణ ఇచ్చిన ఎంపిఎస్ ఉపాధ్యాయులు, ప్రోత్సాహం అందజేసిన సంస్థ కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎస్ విద్యాసంస్థల అధినేత వల్లూరి చిన్నారావు, ప్రిన్సిపాల్ దేవళ్ళ సాయి గంగాధర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండపేటలో రన్ ఫర్ జీసస్. పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ.




**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 19:**పాస్టర్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు బిషప్ డాక్టర్ డేనియల్ పాల్ ఆధ్వర్యంలో మండపేట పట్టణంలో శనివారం జరిగిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే రోజు శిలువపై అసువులు బాసిన క్రీస్తు మూడో రోజు తెల్లవారుజామున సమాధి నుంచి దర్శనమిచ్చాడని, దీనినే క్రైస్తవులు ఈస్టర్ పండుగగా జరుపుకుంటారన్నారు. సాటి మనిషి కోసం యేసుక్రీస్తు అనుసరించిన త్యాగనిరతి, శత్రువునైనా ప్రేమించాలన్న ఆదర్శాలు ప్రజలందరికీ అనుసరణీయమని పేర్కొన్నారు. యేసు క్రీస్తు శిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాల్ని క్షమించడానికే భూమిపై మళ్లీ అవతరించారన్నారు. లోక కళ్యాణం కోసం ప్రభువైన యేసు మళ్లీ వచ్చిన రోజు ఈస్టర్ పర్వదినమని అన్నారు. ప్రేమ, సహనం, శాంతిని పంచిన కరుణామయుడు క్రీస్తు అని, ఆయన ప్రేమస్వరూపుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ విశ్వాసులు అందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, క్రైస్తవ ప్రముఖులు, వందలాది క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

## కేశవ స్వామి ఆలయ సన్నిధిలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి




**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 18:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఏకశిలా విగ్రహం గర్భాలయం ప్రవేశ కలిగిన అతి పురాతనమైన ఆలయం లో ఇది ఒకటి, ఐదు బుధవారాల ఐదు ప్రదక్షిణాలతో స్వామి వారిని దర్శించుకుంటే భక్తుల కోరిన కోరికలు తీరుతాయని ప్రగాఢమైన నమ్మకం. శనివారం కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మాదాల వెంకట సరస్వతి బదిలీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారి ఏ. శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం , చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

## వేటమామిడి పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం..







**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రిల్19:**అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామపంచాయతీ నందు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం నాడు ముఖ్య అంశం మీద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర విజన్ ప్లాన్ తో
ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు ,
ఈ ఏప్రిల్ నెల లో ఇ వేస్ట్ అనగా రోజువారి మనం వాడేటువంటి సెల్ ఫోన్లు,చార్జర్లు ,కంప్యూటర్లు, ప్రింటర్లు, టీవీలు, రిమోట్లు మరియు ఇతర అన్ని రకాల ఎలక్ట్రానిక్ వస్తువుల నుండి వెలువడే చెత్తను శాస్త్రీయ పద్ధతి ద్వారా తొలగించాలని, పర్యావరణాల్లో ఎలా పడితే అలా పడవేయకూడదని ,విస్తరణ అధికారి పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ అధికారి డి. చిన్నా తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.
స్కూల్ పిల్లలతో హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం
కిరాణా కొట్టులు మరియు ఇతర వేటమామిడి ప్రజల తో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.





## మలకపల్లిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 19:**మలకపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రాపాక రాజేశ్వరి అధ్యక్షతన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించి, ఈ వేస్ట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సూర్జాన్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, స్కూల్ పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మానవహారం పంచాయతీ కార్యదర్శి కామేశ్వరి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**అల్లవరం, పెన్ పవర్, ఏప్రిల్ 19:**బోడసకుర్రు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ బి.యస్.యస్.కృష్ణ మోహన్ విచ్చేసి గ్రామ ప్రజలకు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ –వేస్ట్ పై మరియు తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. సదరు కార్యక్రమం అనంతరం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర మీటింగ్ ఏర్పాటు చేశారు సదరు కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ శ్రీమతి రొక్కాల విజయలక్ష్మి, వార్డు సభ్యులు శ్రీ చింతం శ్రీనివాస్, శ్రీ అడపా శ్రీనివాస్, ఎంపిటీసీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు శ్రీ ముత్యాల బాబీ, శ్రీ దొమ్మేటి రాధాకృష్ణ, గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శి బి.ఆదిశంకరం.వీఆర్వో చిట్టిబాబు.ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్లు, హెల్త్ సిబ్బంది,సచివాలయ ఉద్యోగులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఏప్రిల్ 19:** ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు సహకరించి ప్రకృతి వ్యవసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు సూచించారు. శనివారం జీలుగుమిల్లిలో సొసైటీ వద్ద నవధాన్యాల కిట్టులను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవధాన్యాలు పంటలలో పోషక విలువలు ఉండి జీవవైద్యం పెరుగుతుందని అన్నారు. చీడపీడాలు తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని అన్నారు. రైతులు ఎక్కువగా పంటలకు రసాయనాలు ఉపయోగించడం వలన అనారోగ్యాలు వస్తాయని అన్నారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతులు అవలంబిస్తే దిగుబడితోపాటు ఆదాయం కూడా వస్తుందని అన్నారు. కనుక సిబ్బంది ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా ఉండాలని అన్నారు. దీనివలన ఉపయోగాలు, లాభాలు ఉంటాయని రైతులకు వివరించాలని తెలిపారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా జీలుగుమిల్లి మండలం ఎంపిక కావడంతో సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవి కుమార్ ఏలూరు జిల్లా బిజెపి కార్యదర్శి చాత్రాతి ప్రసాదు, మండల జనసేన, టిడిపి, బిజెపి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సుంకువల్లి సాయి గుడ్ల రాంబాబు ,బిజెపి సీనియర్ నాయకులు కొండపల్లి ప్రసాదు, సరిపల్లి సత్యనారాయణ రాజు, డి పి ఎం ,డి వెంకటేశ్వరరావు డిఎంఎంటి, జి అరుణ ఎంటిఎల్, డి దినేష్ కుమార్ ఎన్ ఎఫ్ ఏ, పి హుస్సేన్ ఎం టి శాంత కుమారి, ఐసిఆర్టి తోర్లపాటి కిషోర్ ,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వానపల్లి గ్రామంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

- ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు
- ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్ కి ప్రజలు సహకరించించాలి%ఎమ్మెల్యే సత్యానందరావు





**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రియల్19:**ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు పొంచి ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు.కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకున్నారని ప్రతి నెల మూడవ శనివారం థీమ్ లో భాగంగా నేడు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఎక్కడపడితే అక్కడ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పడేయడం వాటిలో విష పదార్థాలు భూమిలో కలసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని అన్నారు.అందుచేత ఈ కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు.అలాగే ఈ వేస్టేజ్ రీసైక్లింగ్ కు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను అందరిచేత ఎమ్మెల్యే సత్యానందరావు చేయించడం జరిగింది.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి దుకాణదారుల వద్ద నుంచి ఈ వెస్టేజ్ ను పంచాయితీ పారిశుధ్య కార్మికులతో కలిసి ఎమ్మెల్యే సత్యానందరావు సేకరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కంబాల అభినందనలు

**20 వేలు రూపాయలు ప్రోత్సాహం అందజేత**



**గోకవరం పెన్ పవర్,ఏప్రిల్ 19**: చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తానని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ విషయం తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు శనివారం కళాశాలకు వెళ్లి ఆ విద్యార్థులను అభినందించారు. కళాశాలలోని మొదటి ఎంపీసీ చదువుతున్న నందూరి నాగ సూర్యచక్ర, 470 కి గాను 455 మార్కులు సాధించింది. అలాగే సెకండ్ ఇయర్ బైపిసికి చెందిన కౌతూరి విజయ కుమార్ 1000 కి గాను 979 మార్కులు సాధించారు. వారిని సత్కరించి ఒక్కొక్కరికి పదివేలు చొప్పున నగదును కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా ఏదైనా సాధించగలరని అని ఈ ఫలితాలను చూస్తే అర్థమవుతుందన్నారు. ఇందులో విద్యార్థిని నాగ సూర్యచక్ర ఆర్థికంగా వెనకబడి అనేక సమస్యలతో ఉన్నప్పటికీ వాటన్నిటిని లెక్కచేయకుండా మానసిక ధైర్యంతో నిలబడి మంచి ఫలితాలను సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. విద్యార్థులకు ఏ అవసరం వచ్చిన కంబాల శ్రీనివాసరావు ఉన్నాడని గుర్తుపెట్టుకోవాలన్నారు. మీకు ఎప్పుడు ఏ సహాయం కావలసిన చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వెల్లడించారు. పలు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందజేయడం జరిగిందన్నారు. మన భారతదేశం, మన చరిత్ర చాలా గొప్పదని, మన దేశం విశ్వ గురువుని అన్నారు. మతం అనేది జీవన విధానం అని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు కుల, మతాలకు తావు లేకుండా మనమందరం భారతీయులనే భావనతో మెలగాలని సూచించారు.గోకవరం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా అండగా నేనుంటానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేనసభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పసల గణేష్, ఉంగరాల మణిరత్నం, ప్రగడ ప్రభ, కరణం కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ కే. సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను శుభ్రం చేయించిన గజ్జరం గ్రామ సర్పంచ్ గండి రాంబాబు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 19:**ఆదివారం ఈస్టర్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవులు వారికి సంబంధించిన సమాధుల వద్దకు తెల్లవారు జామున భక్తి, శ్రద్ధలతో ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. వారు ప్రార్థనలు నిర్వహించడానికి వీలుగా స్మశాన వాటికలో పేరుకుపోయిన తుప్పలు, వ్యర్థమైన చెట్లను తొలగించి శుభ్రంగా చెయ్యడం జరిగిందని గ్రామ సర్పంచ్ డా.గండి రాంబాబు తెలిపారు. ఈస్టర్ రోజున క్రైస్తవులను దృష్టిలో పెట్టుకుని క్రైస్తవ స్మశాన వాటికపై దృష్టి సారించిన గ్రామ సర్పంచ్ గండి రాంబాబు, సెక్రటరీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ శేషు, ఎంపీటీసీ గుంటు చిన్నబ్బాయి, పంచాయతీ సిబ్బందిల సేవలను ఆయా క్రైస్తవ సంఘ పెద్దలు అభినందించారు.

# కాలువలే పంట పొలాలకు జీవనాధారాలు.







- పంటలు సమృద్ధిగా పండాలంటే కాలువలు పరిశుభ్రత ఎంతో అవసరం.
- స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 19:** కాలువలే పంట పొలాలకు జీవనాధారాలు అని, పంటలు సమృద్ధిగా పండాలంటే కాలువలు పరిశుభ్రత ఎంతో అవసరమని ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో పెద్దాపురం నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావుతోపాటు ఇరిగేషన్ సిబ్బందితో కలసి కాలువలు శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్వా వీరబాబు, ఈ ఈ, శేషగిరిరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, మన ఆరోగ్యానికి పర్యావరణం పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంత అవసరమో, పంటలు సమృద్ధిగా పండాలన్నా,అధిక దిగుబడులు రావాలన్నా నీటిపారుదల శాఖ కాలువలు శుభ్రం చేసుకుని వ్యవసాయ ఆధారిత ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని పరి రక్షించుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా కాలువల్లో పేరుకు పోయిన చెత్తను, వాటర్ బాటిల్స్ ను వేరివేసి శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోటరవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఉటా ఆదివిష్ణు, ముక్కొల్లు సర్పంచ్ జ్యోతుల రాంబాబు, జగ్గంపేట డి సి నీలం శ్రీను,మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు, తెలుగు యువత అధ్యక్షులు అనుకుల శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కంచుమర్తి రాఘవ, వీరవరం, తామరాడ నీటి సంఘం అధ్యక్షులు గొంతిన బాబ్జి శరకణం వీర వెంకటరమణ, తూము శ్రీరామమూర్తి, నీటి సంఘం ప్రెసిడెంట్లు, పెద్దాపురం డి సి రాజశేఖర్, నీటిపారుదల శాఖ డి ఇ, రవికుమార్, ఎ ఈ, శ్రీనివాసరావు, నీటిపారుదల శాఖ సిబ్బంది, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# గజ్జరం, ఆన్నదేవరపేటలలో ఈ వేస్ట్ పై అవగాహనా కార్యక్రమం





**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 19:**స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గజ్జరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గండి రాంబాబు అధ్యక్షతన ఈ వేస్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ దండమూడి శేషగిరిరావు, ఎంపీటీసీ గుంటు చిన్నబ్బాయి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా సంఘాల విఓఏ లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అన్నదేవరపేట గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ ఎలిపే సుధారాణి అధ్యక్షతన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించి ఈ వేస్ట్ పై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, డ్వాక్రా సంఘాలు తదితరులు హాజరయ్యారు.

## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఏప్రిల్ 19 :** ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ప్రమాదం ఉందని ఉపాధి పథకం టి ఏ దుర్గారావు అన్నారు .శనివారం జీలుగుమిల్లి పంచాయతీ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇళ్లలో దుకాణాలలో వృధాగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను గ్రామపంచాయతీ అధికారులకు అందజేయాలని అన్నారు .ఎలక్ట్రానిక్ వ్యర్థాల వలన క్యాన్సర్ బారిన పడతారని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి అశోక్, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ కన్నయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కళ్యాణి, అంగన్వాడి వర్కర్ సరళ కుమారి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సబ్ జైలును సందర్శించిన న్యాయ సేవ కమిటీ చైర్మన్ జూనియర్ సివిల్ జడ్జ్ సి హెచ్ మధు బాబు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:19:**ఏలూరు జిల్లా చింతలపూడి మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ మధు బాబు, శనివారం కరాగరాన్ని పర్యవేక్షించి నిందితుల కేసు వివరాలు వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు మంచినీటి సౌకర్యాలు ఆరోగ్యంగా ఉన్నవారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలు ముద్దాయిలకు అడిగి తెలుసుకున్నారు ఉచిత న్యాయ సలహాలు జైలు ముద్దాయిలకు అందించిన సహాయంపై ఆరా తీశారు అందరూ బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా అన్నారు వంటశాల స్టోర్ రూమ్ను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపకార గారి పర్యవేక్షణ అధికారి కృపానందం జైలు సిబ్బంది ప్యానల్ లాయర్స్ టోకూరి వెంకటేష్ ఎల్.వి చైతన్య పి ఎల్ వి టీవీఎస్ రాజు పాల్గొన్నారు

# నాటు సారాయి నిర్మూలన కొరకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన చింతలపూడి ఎక్సైజ్ వారు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:19:**ఏలూరు జిల్లా చింతలపూడి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభుకుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్ (డిపిఈఓ) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో చింతలపూడి మండలం పంతంగలగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా జక్కం సీతా రామ రాజు,కు సంబంధించిన రెండు లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది,అలాగే స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ఈ రోజు ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది అందరూ కలిసి స్టేషన్ ఆవరణ లో పరిశుభ్రం చేసినారు,అలాగే ఈ రోజు నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి మండల పంతంగలగూడెం గ్రామము లో నాటు సారాయి నిర్మూలన కొరకు అవగాహ సదస్సు నిర్వహించడమైనది,ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గరిమెల్లా చలపతిరావు గుత్తా సాయిసత్య వరప్రసాద్ (పెదబాబు)పై చేసిన వాక్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసిన టీడిపి నాయకులు

**లింగపాలెం, పెన్ పవర్, ఏప్రిల్:19:**ఏలూరు జిల్లా లింగపాలెం మండలానికి చెందిన కూటమిలో భాగమైన బిజెపికి చెందిన కొందరు నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గరిమళ్ల చలపతిరావు, సీనియర్ నాయకులు గుత్తా సాయి సత్య వర ప్రసాద్ (పెద బాబు) పై నిరాధారమైన అసత్య ఆరోపణలు చేయడం సరికాదు,ధర్మాజీగూడెం లో విలేకర్ల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి చెరువుగట్టు రామ్మోహన్ రావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాడేపల్లి దాసుబాబు మాట్లాడారు,ఒక పథకం ప్రకారమే బీజేపీ మండల నాయకులు ప్రెస్ మీట్ లో మాట్లాడటం జరిగిందని మేము భావిస్తున్నాం,మండల బీజేపీ నాయకులును, కార్యకర్తలను గాని ఎప్పుడూ కూడా టీడీపీ నాయకులు చులకనగా చూడరు,ఒక కుటుంబంలో సమస్యలు ఉండక మానవు, పెద్ద నాయకుల సమన్వయం తో సరిచేసుకోవాలి కాని అసత్య ఆరోపణలు సరికాదు,దీన్ని కూటమి నాయకులు పూర్తిగా ఖండించారు, ప్రతిపక్షంలో ఉన్న రోజుల నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకులు గరిమెల్లా చలపతిరావు, పెదబాబు,ఇటువంటి వారిపై రేషన్, మట్టి మాఫియా, సీయం రీలీఫ్ ఫండ్ విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించడం



సరికాదు,తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఇటువంటి చర్యలకు ఎప్పుడూ పాల్పడదు,వ్యక్తిగత కక్షలను పార్టీకి ఆపాదించి,పార్టీ పరువు తీయడం సరికాదు,పార్టీ అధిష్టానం అంతర్గతంగా జరిగే అన్ని విషయాలను పరిశీలిస్తుంది,పార్టీ ఆదేశాలను ధిక్కరించే వారిపై కూడా తగిన చర్యలు తీసుకొనడానికి వెనకాడ బోదు.కూటమి ప్రభుత్వమే అజెండాగా మైత్రి బంధం కొనసాగుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు.

## పెద్దేవంలో ఈ వేస్ట్ పై అవగాహనా ర్యాలీ



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 19:**పెద్దేవం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.సాంబమూర్తి ఆధ్వర్యంలోని జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించి, ఈ వేస్ట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ తోట రామకృష్ణ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అందరూ వినియోగించుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త విడి విడిగా వేసి పంచాయతీ వారికి సహకరించాలి అన్నారు. అలాగే గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలు అన్ని విధాలా సహకరించాలని కోరారు. అనంతరం పంచాయతీ దగ్గర నుంచి ర్యాలీగా జిల్లా పరిషత్ హై స్కూల్ కు వెళ్లి పిల్లలకి అవగాహన కల్పిస్తూ తల్లి తండ్రులకు తెలియ చెయ్యమని చెప్పడం జరిగింది.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నగర కమిషనర్ రాంబాబు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దినస్ కార్యక్రమం




**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:19:**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది,

ప్రజలు మరియు కూటమి నాయకుల సహకారంతో నగర పంచాయతీ కార్యాలయం నుండి గురుభట్లగూడెం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ,కాచి, చల్లార్చిన నీటిని తాగాలని, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూటమి నాయకులు అన్నారు

ఈ కార్యక్రమంలో చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం,మాజీ సర్పంచ్ చిట్లూరి ధర్మరాజు, ఐటీడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడా అనీష్ కుమార్,జిల్లా రైతు కార్యదర్శి కొత్తపూడి శేషగిరిరావు,సీనియర్ నాయకులు తాటి అప్పారావు,మన్యం సత్తిబాబు, బీజేపి నాయకులు నారాయణరావు,దూదిగం మోహన్ రావు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులు పేరు చెప్పి డబ్బులు అడిగితే ఎవరూ స్పందించవద్దు -ఎస్సై లక్ష్మి కాంతం



**ప్రత్తిపాడు, పెన్ పవర్ ఏప్రిల్ 19 :** పోలీసుల పేరు చెప్పి ఫోన్ పే లేదా ఇతర డిజిటల్ యాప్స్ ద్వారా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ పోలీసులమని మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేసే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మండల ప్రజలు ఎవరూ పడొద్దని విజ్ఞప్తి చేశారు.అక్రమార్జనే ధ్యేయంగా ఈజీ మనీకి అలవాటు పడిపోయి ఎస్సై గారు హాస్పిటల్లో ఉన్నారని,హెడ్ కానిస్టేబుల్ కి యాక్సిడెంట్ అయ్యిందని లేదా మా కానిస్టేబుల్ ఆపదలో ఉన్నారంటూ రకరకాల కారణాలతో మిమ్మల్ని ఫోన్ పే చేయమన్నారని స్టేషన్ సిబ్బంది మాట్లాడుతున్నారంటూ ఎవరైనా ఫోన్ చేసి మిమ్మల్ని డబ్బులు అడిగితే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని,1930 లేదా 112కి ఫోన్ చేసి ఆన్లైన్ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనే డబ్బులు కావాలని ఫోన్ పే చేయండని ఎవరని అడగరని,నకిలీ కాల్స్ చేసే వారి భరతం పట్టాలంటే ప్రజల సహకారం కూడా ఉండాలని,ఇటువంటి సైబర్ నేరాల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 19:**సీతానగరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. ఏవీకే చైతన్య ఆధ్వర్యంలో శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు,లోన గదులు, కంప్యూటర్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు శుభ్రం చేసి తదుపరి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించినారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలనుంచి అత్యంత ప్రమాదకర రసాయనాలు వెలువడతాయని దాని వల్ల పరిసరాలు పాడయ్యి ప్రజల ఆరోగ్యం పై దానిప్రభావం పడుతుందని కావున ఈనెల ఈ స్క్రాప్ పరిష్కారం లక్ష్యంగా కార్యక్రమం రూపొందించబడిందని, ఈ రోజు ప్రతి ఆఫీసులోనూ, ప్రతి ఇంటిలోనూ ఎలక్ట్రిక్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలు అన్నీ కూడా సేకరించి గ్రామపంచాయతీ వారికి అప్పగించవలెనని తెలిపారు,

ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఓ వైయస్. రాయుడు, పి హెచ్ ఎన్ ఆదిలక్ష్మి, సూపర్వైజర్ కె.సుధాకర్, స్టాఫ్ నర్స్ నాగమణి, ఏఎన్ఎమ్ ఎస్ కే. మునిషా, హెల్త్ అసిస్టెంట్ పి.నందీశ్వర రావు, ఫార్మసిస్ట్ నగేష్, ఆశా కార్యకర్తలు జ్యోతి, కుమారి, ఓపి సిబ్బంది దుర్గ, చైతన్య,మాధురి, మణి,లక్ష్మి,పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా 3557 ర్యాంకు





- అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన సంధిపూడి సర్పంచ్ తనయుడు వెంకటరాజు

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19:**మండలంలోని సంధిపూడికి చెందిన తోట మోహన నాగ వీర వెంకటరాజు జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా స్థాయిలో ఓపెన్ కేటగిరిలో 3557వ ర్యాంకు సాధించాడు. విద్యార్థి వెంకటరాజు పదో తరగతి రాజమహేంద్రవరం శ్రీచైతన్య మోడరన్ హైస్కూల్, ఇంటర్మీడియట్ విజయవాడలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో వెంకటరాజు విద్యను అభ్యసించాడు.ఇటీవల వెలువడిన ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకును సాధించిన వెంకటరాజుకు. కుటుంబ సభ్యులకు సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఐఐటీలో సీటును పొంది జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుతామని వెంకటరాజు ధీమా వ్యక్తం చేశారు. తల్లి భవానీ గ్రామ సర్పంచ్‌గా పదవి నిర్వహిస్తుండగా తండ్రి వెంకటేశ్వర్లు రాజకీయ, సామాజిక వేత్తగా ఉన్నారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన వెంకటరాజును పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. వెంకటరాజు తల్లిదండ్రులను భవానీ, వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా కలిసిన గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు అభినందనలతో ముంచెత్తారు. భవిష్యత్‌లో మరింత ఉన్నతస్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు, పుట్టిన గడ్డకు పేరు ప్రఖ్యాతులను తీసుకురావాలని ఆకాక్షించారు.

# పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి.





**పెన్ పవర్ ఏప్రిల్ 19 :** పిల్లలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తినిపించాలని జగ్గంపేట ఐసిడిఎస్, సిడిపిఓ, ఎం పూర్ణిమ అన్నారు.శనివారం మండల కేంద్రమైన కిర్లంపూడి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీతా రాంబాబు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పూర్ణిమ మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పటి నుండి రెండు సంవత్సరాలు వచ్చే వరకు సుమారు వెయ్యి రోజులు వరకు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడమే కాకుండా పిల్లలతో బయట ఆటలు ఆడిపించాలని, శారీరక శ్రమ ఎంతో అవసరం అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని తీసుకోవడమే కాకుండా, పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చాలన్నారు. ఐదు సంవత్సరాల నిండిన పిల్లలను విధిగా పాఠశాలలకు పంపించాలని పూర్ణిమ కోరారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన పిండి వంటలు తయారు చేసి తల్లులకు చూపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 12 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేయడమే కాకుండా, ఒక బాబుకి అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ,టి జోసెఫ్, అంగన్వాడి సూపర్వైజర్లు జి సునీత, పి బూసమ్మ, షేక్ కరిమున్నిషా, అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ కూనవరం వైద్యశాలలో



**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్ 19.**స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమం మండలంలో కోతులుగుట్ట హాస్పిటల్ నందు సూపరిడెంట్ డాక్టర్ కె మహేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం నాడు వైద్యాధికారులు,వైద్య సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా డా కె మహేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా చూసుకోవాలని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన వాతావరణం ఉంటుందని అన్నారు.చెత్తాచెదారం ఎక్కడబడితే అక్కడ వేయకూడదని అలాగే వినియోగంలో లేని ప్లాస్టిక్ వస్తువులు,పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులు,ఇంటి పరిసరాలలో కాకుండా దూరంగా వేయాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ పరిసరాల శుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సి తేజ,శ్రీనివాసరెడ్డి, సాయికుమార్,వైద్య సిబ్బంది వై అనసూయ,రాజమణి, సుబ్బారావు,నగేష్,నాచుపల్లి, వెంకటేశ్వర్లు,భువన,శ్రావణి, మరియమ్మ,జోగయ్య, భద్రకాళి,తులసి,అఖిల్,శ్రీవల్లి, రాజు,బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కోసం ఈ వ్యర్థాలను రీసైకిల్ చేయాలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:19:**ఏలూరు జిల్లా చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు,దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మూడవ శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తు కోసం ఈ-వ్యర్థాలను రీసైకిల్ చేయాలి అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సమన్వయకర్త డాక్టర్ ఏ వెంకటేశ్వరరావు ఈ వ్యర్థాల అంటే విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ వస్తువులు ఎప్పటికీ వినియోగం కానివి అని, వీటి వల్ల నేల,నీరు,నింగి కాలుష్యం అవుతాయని, అందువల్ల ఈ వ్యర్థాలను రీసైకిల్ చేద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని తెలియజేసారు.

ఇది వ్యర్థం కాదు, వనరు"అని దీనిలో అనేక విలువైన లోహాలు ఉంటాయి అని వైస్ ప్రిన్సిపాల్ యన్.జె.కే నరేంద్ర కుమార్ అన్నారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ పై బొటని అధ్యాపకుల ప్రయోగాత్మకంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. తదుపరి వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఈ- వెస్ట్ ను సేకరించి వేరుపరుచారు.ఈ కార్యక్రమంలో యన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ జీ.జే మౌనిక, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడోసారి ప్రగడవరం గ్రామ కమిటీ కి ఏకగ్రీవంగా ఎన్నికైన తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:19:**ఏలూరు జిల్లా చింతలపూడి, ప్రగడవరం పంచాయతీ, ముచ్చటగా మూడవసారి ప్రగడవరం గ్రామపంచాయతీ గ్రామ కమిటీ కి ఏకగ్రీవంగా తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి చిన్న బాబు కి ఎన్నికైన నియమా పత్రాన్ని అందజేస్తున్న చింతలపూడి సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య, మాజీ ఎంపీటీసీ కనుమత రెడ్డి రాజారెడ్డి, అమ్ము, బీసీ నాయకులు కొప్పెర్ల నాగరాజు, చక్కరపు మారేశ్వర రావు, నల్లగొపు కృష్ణమూర్తి మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు

# చెత్త రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణాలో ప్రజలదే కీలక పాత్ర

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని





**పెన్ పవర్,(ఆచంట), పెన్ పవర్, ఏప్రిల్ 19:** ప్రజలు అధికారులు సమిష్టి కృషితో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ లక్ష్యసాధన కోసం పనిచేయాలని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కోరారు. శనివారం ఉదయం మండల కేంద్రమైన ఆచంటలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర అవగాహన ర్యాలీలో రాష్ట్ర మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పాల్గొన్నారు. స్థానిక స్టేట్ బ్యాంకు నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు జరిగిన ఈ ర్యాలీలో చెత్త రహిత జిల్లాగా రాష్ట్రంగా దేశంగా తయారు కావాలని ఎన్డీఏ ప్రభుత్వం ఆకాంక్షలు అనుగుణంగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సింగపూర్ వంటి దేశాల్లో కఠినమైన నియమ నిబంధనలు ఉండటం చేత క్లీన్ సింగపూర్ గా తీర్చిదిద్దారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 80 శాతం మంది చెత్త పై అవగాహన ఉందని మరో 20 మంది అవగాహన కలిగితే అభివృద్ధి చెందిన దేశాల సగటున ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా భారతదేశంలో స్వచ్ఛ భారత్ గా నిలుస్తుందని అన్నారు. గతంలో ప్రతి గ్రామంలోనూ చెత్తా చదరం వెయ్యటానికి పెంటలు ఏర్పాటు చేసేవారని, రాను రాను ఆ వ్యవస్థకు స్వస్తి పలికి పొడి చెత్త తడి చెత్త సేకరించి వ్యవస్థకు నాంది పలికారు అన్నారు. అంతేకాకుండా చెత్త నుండి సంపదను సృష్టించేందుకు రీసైక్లింగ్ ద్వారా ఆదాయాన్ని సమకూరుస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వాల్లో ప్రజలను చైతన్యవంతం చేసి చెత్త రహిత ఆంధ్ర ప్రదేశ్ ను ఏర్పాటు చేసేందుకు కృతనిత్యంతో ఉందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు రుద్దరాజు వెంకటరామరాజు, ఎంపీపీ దిగిమర్తి సూర్యకుమారి, సర్పంచ్ సరోజినీ, కేతా మీరయ్య, తమ్మినేడి ప్రసాద్ బీరా నరసింహమూర్తి, నెక్కంటి ప్రభాకర్, జవ్వాది బాలాజీ, కూటమి నాయకులు ఎంపీడీవో పూర్ణ బాబ్జి, తాసిల్దార్ కనకరాజు, మండల విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖ అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.





**టి.నరసాపురం,పెన్ పవర్,ఏప్రియల్ 19 :**ప్రభుత్వ ఆదేశానుసారంగా మండలంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. టీ నర్సాపురం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యశాఖ అధికారి ఆదేశాల మేరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆర్. ఫణింద్రబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి లో గదులన్నీ శుభ్రపరిచి అనంతరం ఆసుపత్రి చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు పీకి వేసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం ప్రతినెలా నిర్వహించడం జరుగుతుందని ఈ నెల నినాదం వ్యర్థాల సేకరణ వాటిని సురక్షిత పద్ధతిలో రీసైకిల్ చేయడం. థిమ్ ను ఎంచుకోవడం జరిగిందని వైద్యాధికారి ఫణీంద్ర బాబు తెలియజేశారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు మండలంలోని ఏపు గుంటలో మరియు టీ నర్సాపురం సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునంద కార్యాలయ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలం ఆసుపత్రిలో ఐడిఎ ఆధ్వర్యంలో"ప్రపంచ కాలేయ" దినోత్సవం

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 19 :**స్థానిక అహోబిల ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ కాలేయ దినోత్సవం సంధర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డా.సత్య ఆదిత్య ప్రసన్న మాట్లాడుతూ" ఈ సంవత్సరం ప్రపంచ కాలేయ దినోత్సవం యొక్క థీమ్ " ఆహారమే ఔషధం" అని, కాలేయ ఆరోగ్యానికి పండ్లు,కూరగాయలు, తృణధాన్యాలు, ప్రోటీన్లు వంటి సంపూర్ణ ఆహారాలతో కూడిన సమతుల్య ఆహారం కాలేయ పనితీరుకు మద్దతు ఇస్తుందని అన్నారు.కాలేయం మన శరీరం యొక్క డీటాక్స్ పవర్‌హౌస్ వంటిదని, కొవ్వులను జీర్ణం చేయడానికి పిత్తాన్ని ఉత్పత్తి చేస్తుందని,శక్తిని నిల్వ చేస్తుంది , రక్తం గడ్డకట్టే ప్రోటీన్‌లను ఉత్పత్తి చేయడంలో కూడా సహాయపడుతుందని తెలిపారు. ముఖ్యంగా, శరీర వడపోత వ్యవస్థ,రక్తం శుభ్రంగా ఉండేలా, శరీరం సజావుగా పనిచేసేలా చేస్తుందని ,
అయితే, కాలేయం మంచి ఆరోగ్యంతో ఉంటేనే ఈ కీలకమైన విధులను నిర్వర్తించగలదని,. సరైన ఆహారం తీసుకోకపోవడం, అధికంగా మద్యం సేవించడం లేదా అధిక బరువు ఉండటం వంటి అనారోగ్యకరమైన అలవాట్లు కాలేయాన్ని దెబ్బతీస్తాయని, ఇది ఫ్యాటీ లివర్ వ్యాధి, సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్ వంటి పరిస్థితులకు దారితీస్తుందని. శుభవార్త ఏమిటంటే, సరైన ఆహారం, జీవనశైలి మార్పులతో, మీరు కాలేయ నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో అహోబిల ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 19 :**స్థానిక జగన్నాథపురం మల్లాడి సత్యలింగం నాయకర్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ లో భాగంగా శనివారం నాడు సైన్స్ ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరంలో 108 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రముఖ పాఠ్యపుస్తక రచయిత, సైన్స్ ప్రమోటర్ రాయపాటి శివ నాగేశ్వరరావు 28 సైన్స్ ప్రయోగాలు చేసి, వివరించి, విద్యార్థులతో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.ఎస్.ఎన్ చారిటీస్ కార్యనిర్వహణాధికారి, సహాయక కమీషనర్ మరియు కరస్పాండెంట్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం పై విద్యార్థులలో ఆసక్తి పెంపొందించేందుకు మరియు ప్రయోగాత్మక విజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు సైన్స్ ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు యువతలో పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ, సి.సి.ఆర్.టి రిసోర్స్ పర్సన్ కె.వి.ఎస్.ఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు జి.మేరి విజయకుమారి, వి.పద్మావతి, జి.శ్రీనివాస్, ఎం.వి.ఎస్ శివరామకృష్ణ, కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 19 :**ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీ.త్రీనాథ్..కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కలెక్టరేట్ కార్యాలయం వివిధ విభాగాల్లో ఉపయోగించని, పాడైపోయిన ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులను సేకరించి గదులను శుభ్రం చేశారు. పర్యావరణానికి ఈ-వ్యర్థలతో పొంచి వున్న ప్రమాదం గుర్తించి వాటి బారి నుంచి తప్పించు కునేందుకు ఈ-వ్యర్థలను అన్నింటిని సేకరించే వారికి అప్పగించారు. ఈ సందర్భంగా సీపీవో పీ.త్రినాథ్ మాట్లాడుతూ.. ఉపయోగించని ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులు కార్యాలయాల్లో, నివాసముండే ప్రాంతాల్లో ఎక్కువ రోజులు ఉంచడం హానికరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఈ-వ్యర్థలపై ప్రతిఒక్కరికి అవగాహన పెంపొందించే లక్ష్యంతో సిబ్బంది అందరితో మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయడం జరిగిందని ఆయన తెలిపారు..
కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్మోహన్ రావు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, పౌరసరఫరాలు వికాస కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి ఆధ్వర్యంలో ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం





- పాల్గొన్న ఎమ్మెల్యే కొండబాబు, క్రైస్తవ నాయకులు

**కాకినాడ పెన్ పవర్ ఏప్రిల్ 19:**కాకినాడ జిల్లా ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ పాస్టర్స్ అసోసియేషన్ మరియు క్రైస్తవ నాయకుల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని కాకినాడ నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక భానుగుడి జంక్షన్ నుండి మేక్లారిన్ పాఠశాల వరకు క్రైస్తవులు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిటీ ఎమ్మెల్యే కొండబాబు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో రెవ.ఏల్చూరి పాపారావు రెవ.ఏల్చూరి జోసఫ్, సిటిసి విలియమ్స్,జోసఫ్ బెన్నీ జ్యోతి కుమార్ రెడ్డి,రికి గూటం, ఎం స్టీఫెన్ ఆనంద్ ,శామ్యూల్ జోసెఫ్, క్వీని మూర్తి రాజు జాషువా గిరి కేటీసీ సుమలత సోనీ ఈనోష్ మిస్సా విజయకుమార్ డి. చార్లెస్, విల్సన్,కృపావరం పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కమిటీ సభ్యులు ఏ సి సి బోర్డు మెంబర్లు, కన్వీనర్ అంకిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ మొట్టమొదటిగా ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించినది ఏసుక్రీస్తు అని ప్రతి విషయంలోనూ క్రైస్తవులు శాంతియుతంగా మెలుగుతారని ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయారని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే క్రైస్తవులకు అండగా తాను ఉంటానని తాను సమస్యను సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తానని లేనిపక్షంలో ప్రభుత్వం దృష్టిలో ఉంచి క్రైస్తవులకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేసి వారికి అండగా నిలుస్తానని ఎవరూ తమ సమస్యలపై రోడ్డెక్కాల్సిన పనిలేదని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, వివిధ సంఘాల సంఘ కాపరులు క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో నేర నియంత్రణకు సీసీ కెమెరాలు



**కాజులూరు: పెన్ పవర్,ఏప్రిల్ 19:**మండల పరిధిలోని పలు గ్రామాల్లో నేర నియంత్రణ కోసం గ్రామస్థాయి నుంచే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న గొల్లపాలెం పోలీసులు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని శనివారం శలపాక గ్రామంలో గొల్లపాలెం ఎస్సై గ్రామస్తులకు అంబేద్కర్ యూత్ సభ్యులకు తెలియజేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు పోలీసులు ఇచ్చిన పిలుపుమేరకు స్థానికులు అంబేద్కర్ స్టాట్యూ వద్ద ఎస్సై ఆధ్వర్యంలో సీసీకెమెరా ఏర్పాటు చేయడం జరిగింది.ఈసందర్భంగా ఎస్ఐ ఎం.మోహన్ కుమార్ మాట్లాడుతూ సీసీ కమేరాలు ఏర్పాటు చేసుకోవటం ద్వారా నేరాలను అరికట్టేందుకు వీలవుతుందని వివరించారు.శలపాక అంబేద్కర్ మందిర వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన సీసీ కమేరాను ఎస్సై మోహన్కుమార్ ప్రారంబించారు.జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకూ గ్రామాలలోని అంబేద్కర్ మందిరాలు,పలు ఆలయాలు,వ్యాపారసంస్థల వద్ద సీసీ కమేరాలు ఏర్పాటు చేయ్యాల్సిందిగా ప్రజలకు సూచించారు. అవగాహణ సదస్సులు నిర్వహించామన్నారు. పోలీసుల సూచన మేరకు శలపాక అంబేద్కర్ యూత్ సభ్యులు సీసీ కమేరాను ఏర్పాటు చేయడంతో,స్థానిక యువజన సంఘ సభ్యులకు,గ్రామ పెద్దలకు ఆఅబినంద నలు తెలిపారు.

# చక్కెర వ్యాధిపై అవగాహన కలిగి కాలేయం జాగ్రత్త వహించాలి- డాక్టర్ చప్పిడి



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 19 :** ప్రతి ఒక్కరూ మధుమేహ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి మూడు లేదా ఆరు నెలలకు ఒకసారి షుగర్ పరీక్షలు చేయించుకోవాలని హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు వెనుకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. హెల్త్ అవేర్ సంస్థ పిఎన్జి కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ ,న్యూరోపతి పరీక్షల శిబిరం నిర్వహించబడింది ఈ శిబిరంలో 60 మందికి వైద్య పరీక్షలు మరియు పాదాలు న్యూరోపతి గురించి పరీక్షలు నిర్వహించడం జరిగింది
కాలేయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని జంక్ ఫుడ్స్ కొవ్వు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తినకూడదని ఫ్యాటీ లివర్ అలాగే హెపటైటిస్ బి ఎక్కువగా ప్రబలుతున్నాయని ప్రజలు జాగ్రత్త వహించాలని ఏదైనా లివర్ సంబంధించిన రుగ్మతలు వచ్చినప్పుడు వెంటనే గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యుని సంప్రదించాలని ఈ సందర్భంగా చప్పిడి తెలియజేశారు కార్యక్రమంలో పి అండ్ జి కంపెనీ ప్రతినిధులు నాగమణి శ్యామల భవాని దుర్గ హెల్త్అవేర్ కోశాధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్లకు గౌరవ వేతనం అందజేసి ఇచ్చిన మాట నిలుపుకున్న చంద్రబాబు-శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 19:** పాస్టర్లకు గౌరవ వేతనం అమలు చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకున్నదని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం పాస్టర్లకు గౌరవ వేతనం అందచేయడంతో శుక్రవారం కాకినాడ సిటీ ఫెలోషిప్ పాస్టర్ సభ్యులు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో పాస్టర్లకు గౌరు వేతనం అమలుచేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం జరుగుతుందని నారా చంద్రబాబు నాయుడు గారు హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు పాస్టర్లకు మే నుండి నవంబర్ వరకు 7 నెలలకు నెలకు 5,000 చొప్పున 35,000 వేల రూపాయల గౌరవ వేతనం పాస్టర్లు ఎకౌంటుకు జమ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు జాన్ రత్నం, కాసారపు సింహాద్రి, ఇస్సాక్, చింతా ఫిలిప్,వనమాడి సుందర్, తదితరులు పాల్గొన్నారు.



# బాబాసాహెబ్ మార్గం అనుసరణీయం



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19:** చిన్ననాటి నుంచి సామాజిక వివక్షత ఎదుర్కొన్నా,అనేక ఇబ్బందులు పడినా, అద్భుతమైన ప్రతిభతో ప్రపంచ మేధావిగా ఎదిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గం మనందరికీ అనుసరణీయమని ఆలమూరు ఎస్సీ పేట ఎంపీపీ పాఠశాల 2 ఉపాధ్యాయులు అన్నారు. శనివారం పాఠశాలలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.పాఠశాలలో విద్యార్థులకు మోటూరి సత్యనారాయణ, జిల్లెళ్ళ సురేష్ బాబు స్వీట్స్, బిస్కెట్స్, డ్రింక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు, విమర్శలు ఎదురైనా వాటిని దీటుగా ఎదుర్కొని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతి విద్యార్థి ముందడుగు వేయాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రావు, నాగేశ్వరరావు, జిల్లెళ్ళ ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి -ఎమ్మెల్యే మద్దిపాటి







**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 19.**
వేసవికాలంలో నీటి ఎద్దడి, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అధికారులకు సూచించారు. గోపాలపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక సమావేశపు హాలులో శనివారం జరిగింది. ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే వెంకట్రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీరు, విద్యుత్ కు సంబంధించిన సమస్యలు ఉన్నాయని గోపవరం, కరిచర్లగూడెం గ్రామ సర్పంచులు యండపల్లి శేఖర్ బాబు, పఠాన్ అన్సర్ భాష లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఏ ఒక్క గ్రామంలో కూడా త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. అధికారులు అంకితభావంతో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. సమయపాలన పాటించకపోవడం అభివృద్ధి విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. గ్రామాల అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరం అన్నారు. తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఇ వ్యర్థాల రీసైక్లింగ్ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వాడిన పనిచేయనిఎలక్ట్రికల్ వస్తువులు జాగ్రత్తగా ఖననం చేయాలన్నారు. ఆ వస్తువులలో విషపూరితమైన రసాయనాలు ఉంటాయన్నారు. వాటిని ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా పారవేయడం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడతారన్నారు. అలాగే భూమిలో పాత్ర వేస్తే భూమి యొక్క స్వరూపం దెబ్బతిని విషతుల్యం అవుతుందన్నారు. ఎలక్ట్రికల్ వస్తువుల్ని రీసైక్లింగ్ చేసి ఉపయోగపడే విధంగా చేసుకోవడం శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసికే లలిత, ఎంపీడీవో శ్రీనివాస్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇళ్ల భాస్కరరావు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, టిడిపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ





**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 19 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పదిహేను వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,05,730.,అన్నదాన విరాళాల ద్వారా రూ. 58,801.,కేశఖండన ద్వారా రూ. 7040., తులాభారం ద్వారా రూ. 750., లడ్డు ప్రసాదం ద్వారా రూ. 19,275., మొత్తం రూ. 2,91,596 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. అలాగే తుని మండలం రాజుపేట గ్రామానికి చెందిన భక్తులు అల్లు రామకృష్ణ, అరుణ స్వామి వారికి 2.690 కేజీల వెండి ఆభరణా లు సమర్పించినట్లు ఈఓ తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు మూడు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మందేశ్వరస్వామి దేవస్థానంలో ఘనంగా తైలాభిషేకములు

ఆలయానికి 208,497రూపాయలు ఆదాయం





**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రియల్19:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి శనేశ్వర స్వామి వారి తైలాభిషేకములలో పాల్గొన్నారు,అనంతరం స్వామి వారిని దర్శించుకుని దేవస్థానంవారు ఏర్పాటు చేసిన అన్నప్రసాధం స్వీకరించారు.స్వామి వారికి భక్తులు జరిపించిన తైలాభిషేకములు రుసుముల ద్వారా 1లక్షా62వేల4వందల25రూపాయలు, అన్న ప్రసాదం విరాళాలుగా 46వేల72రూపాయలు,మొత్తం వెరసి 2లక్షల8వేల4వందల97రూపాయలు ఆదాయం వచ్చిందని. కార్యనిర్వహణాధికారి ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● అధ్యక్షులు దేవరాజ్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 19.**
పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ జూనియర్ అధ్యాపకుల సంఘం పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఎంవిఆర్ దేవరాజ్ అన్నారు. జిల్లాలోని అధ్యాపకులు తనపై ఉన్న నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. సుదీర్ఘ అనుభవం ఉన్న తనకు సమస్యలపై అవగాహన ఉందన్నారు. అధ్యాపకుల బదిలీలు, పదోన్నతులు, ముఖ్యంగా మహిళ అధ్యాపకు రాళు ల్లలకు ప్రత్యేక సెలవులు, పాత పింఛన్ విధానం వంటి పలు సమస్యల్ని రాష్ట్ర నాయకత్వం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనుభవజ్ఞుల సలహాలను తీసుకుంటూఅందరి యొక్క సహాయ సహకారాలతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానన్నారు. తనను అధ్యక్షులుగా ఏకగ్రీవంగాఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉంటే దేవరాజ్ అధ్యాపకుల సంఘం అధ్యక్షునిగా ఎంపిక కావడం పట్ల వీరవాసరం కళాశాల ప్రధాన అధ్యాపకులు సిహెచ్ వివి రామచంద్రరావు, పెంటపాడు కళాశాల వక్షశాస్త్ర అధ్యాపకులు వంశీ మోహన్, తనకు ప్రభుత్వ జూనియర్ కళాశాల పౌరశాస్త్రద్యాపకులు వాయునందన రావు, తాడేపల్లిగూడెం ప్రభుత్వ కళాశాల చరిత్ర అధ్యాపకులు రమణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం ఏపీయూడబ్ల్యూజేతోనే సాధ్యం



జిల్లా అధ్యక్షుడు స్వాతి ప్రసాద్

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 19:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం ఏపీయూడబ్ల్యూజేతోనే సాధ్యపడుతుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె. స్వాతి ప్రసాద్ అన్నారు. జిల్లా నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా శనివారం స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయ కాలక్షేప కళ్యాణ మండపంలో జిల్లా అడహక్ కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి సుంకర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై స్పందించే యూనియన్, జర్నలిస్టుల ఐక్యత చాటే అతి పెద్ద యూనియన్ ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనన్నారు. త్వరలో జిల్లా నూతన కమిటీ ఏర్పాటులో భాగంగానే అడహక్ కమిటీ సమావేశం ద్వారా మే నెల మొదటి వారంలోనే జిల్లా నూతన కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం జరుగుతుందన్నారు. యూనియన్ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీ ఏర్పాటుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. అనంతరం వచ్చే నెలలో నిర్వహించే యూనియన్ నూతన కార్యవర్గ ఏర్పాట్లుపై కమిటీలో చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు అంజిబాబు, ఆర్. రాంబాబు, దేవవరపు కృష్ణార్జున్, శ్రీనివాస్, అడపా వెంకట్రావు, సురేష్, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా 374వ ర్యాంకు

మండలంలోనే అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన వీర వినోద్.



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19:** ఆలమూరు మండలంలోని చెముడులంక గ్రామానికి చెందిన అడపా వీర వినోద్ అనే విద్యార్థి జేఈఈ మెయిన్స్‌లో మండలంలోనే అత్యుత్తమ ప్రతిభను కనపరిచి ఆల్ ఇండియా స్థాయిలో 374వ ర్యాంకు సాధించాడు. విద్యార్థి వీర వినోద్ పదో తరగతిని స్థానిక తిర్నాతి సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను ఇంటర్మీడియట్, రాజమహేంద్రవరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలోను విద్యను అభ్యసించాడు. తల్లిదండ్రులు అడపా గోవిందు,నాగదేవి ఆనందం వ్యక్తం చేస్తూ రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ వినోద్ ను చదివించినట్లుగా తెలిపారు. ఐఐటీలో సీటును పొంది జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుతామని వినోద్ తెలిపారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించిన వినోద్ కు పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

# ఉత్సాహంగా రన్ ఫర్ జీసస్




**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 19 :** ఈస్టర్ పర్వదినం పురస్కరించుకొని మండల క్రైస్తవ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణంలో శనివారం రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నిరన్ ఫర్ జీసస్ కో ఆర్డినేటర్ లంకా పురుషోత్తం దాస్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక లూథరన్ హైస్కూల్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని అన్ని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ సమస్త మానవాళికి ప్రేమతత్వం బోధించిన జీసస్ జీవితం స్ఫూర్తిదాయకమని, మానవాళి రక్షణ కోసం ఈలోకంలో జన్మించారని, అందరినీ సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలని, సేవతో ఉండాలని చెప్పిన కరుణమయుడన్నారు. ఏసుక్రీస్తు పలికిన శాంతి కరుణ దయ ప్రేమను ఇతరులకు పంచాలని, దాన్ని చాటి చెప్పడమే రన్ ఫర్ జీసస్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈస్టర్ సందర్భంగా ఆ దేవుని అనుగ్రహం అందరిపైనా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పరంజ్యోతి, పి.జాన్, సుకుమార్, వెంకట పాల్, పరంజ్యోతి, డానియేల్ వరప్రసాద్, జోసఫ్ కుమార్, చందు స్టీఫెన్, జిమ్స్ నాగ శ్రీనివాస్, ఆనంద శామ్యూల్, బాబు ఇమాన్యుయేల్, పి.జాన్ బాబు, తలారి విజయ్ కుమార్, పల్ల చిన్ని, తదితరులు పాల్గొన్నారు.



## ఆలమూరులో కోలాహలంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19:** గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకుని ఆలమూరు మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలమూరు పెంతెకోస్తు చర్చి దగ్గర నుంచి వినాయకుడి గుడి సెంటర్ వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కె.ఎలీషారాజ్,సెక్రటరీ,వై సత్యానందం,ట్రెజరర్ ఎన్.లార్సెన్ పాల్, కె సుందర్ తో పాటుగా ఫెలోషిప్ సభ్యులు, పాస్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గొల్లపాలెంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి



**కాజులూరు,పెన్‌పవర్,ఏప్రిల్ 19:**మండల పరిధిలోని గొల్లపాలెం ధనలక్ష్మిపేట గ్రామంలో శనివారం డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్ కుమార్, ఒంటితాడి సర్పంచ్ నెల్లి బ్రహ్మాజీ, గిడ్ల ప్రసాద్,పుట్టి అప్పారావు మాస్టారు ,పి శ్రీను మాస్టారు,అభ్యుదయ యూత్ సభ్యులు పుష్పాంజలి ఘటించారు. ముఖ్యఅతిథి పి.నరసింహమూర్తి మాస్టారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని గొల్లపాలెంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంబేద్కర్ పుట్టిన రోజు అంటే మన అందరికి పండుగ రోజు అంటూ ఆయన గ్రామస్తులకు,యూత్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.భారత దేశానికి స్వాతంత్ర్యం రాకముందే దేశ భవిష్యత్ కోసం డాక్టర్బ బాబా సాహెబ్ అంబేద్కర్ బహుముఖ పాత్ర పోషించారని వివరించారు. స్త్రీలకు ఎన్నో హక్కులను కల్పించిన ఘనత ఆయనదే అని గుర్తుచేశారు.సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. భారత రాజ్యాంగ రూపకర్తగా ఆయన అందించిన సేవలు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.అనంతరం పుట్టి అప్పారావు మాస్టారు మాట్లాడుతూ అంబేడ్కర్ బాల్యదశ,ఆయన పెరిగిన విధానం పై వివరించారు.సర్పంచ్ బ్రహ్మాజీ మాట్లాడుతూ అంబేడ్కర్ కేవల దళితులకు మాత్రమే నాయకుడు కాదు ఆయన ప్రపంచ మేధావి,అన్ని వర్గాల కోసం పరితపించిన వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ముందుకు రావాలని ఆయన సూచించారు. ప్రధానంగా అంబేద్కరీయులు,యూత్ సభ్యులు మద్యపానానికి దూరంగా ఉండాలని పేర్కొన్నారు.నేటి సమాజంలో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛగా బ్రతుకుతున్నారంటే దానికి కారణం అంబేడ్కర్ మాత్రమే అని గుర్తుచేశారు.గిడ్ల ప్రసాద్ తన మధురమైన గానంతో అంబేడ్కర్ గీతాలను ఆలపించారు.కుల నిర్మూలన కోసం అంబేడ్కర్ నిరంతరం పోరాడారని శ్రీను మాస్టారు గుర్తుచేశారు.మధ్యలో నరసింహంమూర్తి మాస్టారును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.సభా కార్యక్రమం అనంరతం గారడీలతో అంబేడ్కర్ చిత్రపటాన్ని పలు వీధులలో భారీ ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించి, ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యూత్ సభ్యులు,అభ్యుదయవాదులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా - ఈ వెస్ట్ కలెక్షన్ పై ప్రతిజ్ఞ.




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19:**ఆలమూరు ఎంపీడీవో ఏ రాజు, తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద "సాసా" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్ఫూర్తితో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రభుత్వ కార్యాలయాల్లో వృథాగా ఉన్న ఎలెక్ట్రానిక్ పరికరాలను కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కియోస్కోలలో అందించాలన్నారు. నిరుపయోగంగా ఉండే ఎలెక్ట్రానిక్ ఉపకరణాలు ఎంతో కీడు కలుగ చేస్తాయన్న సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరికీ స్వచ్ఛందంగా కలగాలని, అదే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు సబ్ రిజిస్ట్రార్ కెవిఎస్ కుమారి, హౌసింగ్ ఏఈ పి పద్మ, గృహ నిర్మాణ శాఖ జేఈ డి శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ ఏవో ఎంవిఎం మెహర్ ప్రకాష్, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్తతో సంపద సృష్టించాలి




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 19:**గ్రామాల్లో చెత్త సేకరణ ద్వారా తడిచెత్తను, పొడిచెత్తను వేరు చేసి ఆ వ్యర్థాల నుంచి ఎరువులను తయారు చేసి సంపద సృష్టించుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి పాటంశెట్టి రావి సుభాష్, జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన ఆలమూరులో శనివారం పారిశుధ్యం, ఈ - వ్యర్థాలు, చెత్త సేకరణ నిర్వహణపై క్షేత్రస్థాయి పర్యటన చేసి చెత్త సేకరణ కేంద్రాలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుండి సంపద కేంద్రాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. వీటి ద్వారా గ్రామపంచాయతీలకు ఎటువంటి లాభం చేకూరుతుంది,ఎలా వీటిని నిర్వహించాలో వివరించారు. అనంతరం ఆ కేంద్రంలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, సేంద్రీయ ఎరువులను తయారు చేయడం, ఈ -వ్యర్థాలను సేకరించడం వంటి వాటిని ఎంపీడీవో ఏ రాజు అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీఓ పి శ్రీకార్, జిల్లా గ్రామ పంచాయతీల అధికారి డి శాంతా లక్ష్మీ , డీఎల్డిఓ రాజేశ్వరరావు, సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా,తహశిల్దార్ కేజే ప్రకాష్ బాబు,గ్రామ పంచాయతీ కార్యదర్శి కె మోక్షంజలి, డీపీఆర్సీ, ఏఎన్ఎం ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి.

- ప్రజలకు స్థానికంగా పునరావాసం ఏర్పాటు చేయాలి.
- సి.పి.ఐ.మండల కార్యదర్శి కర్నాటి రాంబాబు (యేసు)



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.19**

పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోతున్న అర్హులందరికీ ఆర్.అండ్.ఆర్.ప్యాకేజీ ఇవ్వాలని, కూనవరం వి.ఆర్.పురం మండల ప్రజలకు మన మండలాల్లోనే పునరావాసం ఏర్పాటు చేయాలని,సిపిఐ నాయకులు శింగు నరసింహారావు డిమాండ్ చేశారు.

కూనవరం విఆర్ పురం మండలం కార్యకర్తల సమావేశం శనివారం పొట్టాబత్తుల సురేష్ అధ్యక్షతన స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సింగు నరసింహారావు పాల్గొని,మాట్లాడుతూ పోలవరం ముంపుకు గురవుతున్న ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేసే విషయంలో ప్రభుత్వం చెప్పేదానికి ఆచరించే దానికి సంబంధం లేకుండా ఉందని అన్నారు.ఇప్పటికీ అనేకమంది అర్హులైన వారి పేర్లు లబ్ధిదారులు జాబితాలో చేర్చలేదని నిష్పాక్షితంగా వారందరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చట్టంలో నిర్వాసితుడే మొదటి లబ్ధిదారుడు కావాలని ఉందని,ప్రభుత్వం ఈ విషయం ఇప్పటివరకు గుర్తించినట్లు కనిపించడం లేదని అన్నారు. ఇటీవల ప్రభుత్వం థర్డ్ పార్టీ సర్వే పేరుతో అనేకమంది అర్హులను తొలగించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు.అనంతరం

సిపిఐ డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్ రావు మాట్లాడుతూ కూనవరం వి.ఆర్.పురం మండలాల్లో నివాసానికి సాగుకు అనుకూలమైన అటవీ భూములు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే సర్వే చేసి ఇక్కడే నివాసం ఉంటామని కోరుకున్న ప్రజలందరికీ గృహాలకు స్థలాలు ప్రతి కుటుంబానికి ఒక హెక్టారు సాగుభూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రతి ఒక్కరీ వచ్చే విదంగా ప్రజల పక్షాన సిపిఐ పోరాడుతుందని,అన్నారు.

గ్రామ గ్రామాన మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు కోరారు.

ఈ కార్యక్రమంలో కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు,వి.ఆర్.పురం మండల కార్యదర్శి కర్నాటి రాంబాబు (యేసు) సూరం వెంకటేశ్వర్లు,పుట్టి కృష్ణార్జునరావు,ఎడ్ల గణేష్ ,సూరం ముత్యం,పుట్టి గణపతి,బుడపటి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మీగూడ గెడ్డ వద్ద యువకుడు మృతి

- స్నేహితులతో కలిసి ఈత కోసం వెళ్ళి ప్రమాదవశాత్తు గెడ్డలో జారిపడి మృతి
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.
- ముంచంగిపుట్టు ఎస్ఐ జె రామకృష్ణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 19.** స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గెడ్డలో జారిపడి యువకుడు మృతి చెందిన విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై జె రామకృష్ణ శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో గల ఏనుగురై పంచాయితీ, నడుమూరు గ్రామానికి చెందిన సిరగం నాగరాజు, జానకమ్మ దంపతుల కుమారుడు సిరగం వంశీకృష్ణ, వయసు18 సంవత్సరాలు, శనివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో కుమ్మిగూడ గ్రామం వద్ద ఉన్న గెడ్డలో తన స్నేహితులతో కలిసి ఈత కోసమని వెళ్లి ప్రమాదవశాత్తు గెడ్డలో జారిపడి మరణించారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన తన స్నేహితులు కవెల్ల భూపతి రాజు, సిరగం మణికంఠ, సిరగం సిద్ధార్థ, కవెల్ల జగదీశ్ వర్మ, సిమిలియ శ్రీను లతో కలిసి కుమ్మిగూడ గెడ్డ వద్ద ఈత కొట్టేందుకు వెళ్లారని, ఈ క్రమంలో సిరిగం వంశీకృష్ణ ప్రమాదవశాత్తూ గెడ్డలో జారిపడి చనిపోయాడన్నారు. ఈ సంఘటన స్థలంలో చేరుకొని పరిశిలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై పంచాయతీ సర్పంచ్ సిరగం నరసింగరావు మాట్లాడుతూ.. శిరగం వంశిక్రిష్ణ గత ఏడాది జోగంపేట ఎస్ఓఈ లో ఇంటర్మీడియట్ పూర్తీ చేశారని, ఐఐటి ఎన్జీరంగా యూనివర్సిటీ అనంతపురంలో ఇంజనీరింగ్ అండ్ అగ్రికల్చర్ లో సీటు వచ్చిందని ఆర్దిక పరిస్థితుల దృష్ట్యా ఈ ఏడది ఇంట్లోనే ఉండిపోయాడన్నారు. తమ కుటుంబ సభ్యుని కోల్పోవడం బాధగా ఉందని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. యువకుని మరణంతో నడుమూరు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# వర్షాలకు కూలిన పాఠశాల భవనం.



**డుంబ్రిగుడ,పెన్ పవర్, ఏప్రిల్ 19:-** మండలంలో ఈదురుగాలులు పిడుగు శబ్దాలతో కూడిన భా రీ వర్షం కురిసింది.ఈ వర్షం తాకిడికి పోతంగి పంచాయతీ చంప పట్టి ఎలిమెంటరీ పాఠశాల భవనం పై కప్పు రేకులు ఎగిరిపోయి నేల కొరగడంతోపాటు గోడలు కులాయి.. పాఠశాల భవనం శిధిలావస్థలో ఉన్న మరమ్మత్తు చేయకపోవడంతో ఈదురుగాలులతో కూడిన వర్షానికి కూలిపోయినట్లు ఆ గ్రామస్తులు చెప్పారు. అయితే ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. తక్షణమే అధికారి స్పందించి నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఌతరగతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి:- ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలకు కూలిన చంపపట్టి పాఠశాల పౌనాన్ని స్థానిక మండల వైసిపి కార్యదర్శి ఎం శంకర్ శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భవనం కూలడంతో విద్యార్థులకు తరగతిలో జరగడానికి ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. తక్షణమే అధికారులు స్పందించి నూతన భవనాన్ని నిర్మించి తరగతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ యూత్ కే విజయదశమి గ్రామస్తులు పాల్గొన్నారు.

# వలస గడ్డ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 19:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దుప్పుల వాడ పంచాయతీ వలస గడ్డ గ్రామంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ వంపురీరు గంగులయ్య ఆదేశాల మేరకు పేసా ఉపాధ్యక్షులు కార్యదర్శులతో కలిసి గ్రామ సమస్యలపై సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ మార్క్ తెలిపారు. వలస గడ్డ మరియు పరిసర గ్రామాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వలస గడ్డ మరియు పరిసర గ్రామాలలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేసా కార్యదర్శి కొర్ర నారాయణ, మునసపల్లి ఉపాధ్యక్షుడు కిల్లో విభూషణ, కార్యదర్శి కృష్ణ, గ్రామ పెద్దలు సింబు,హరి దేవా పూజారి గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం ధర్మం గెలిచాయి

- విశాఖను అభివృద్ధిలో నెంబర్ వన్ గా చేసి చూపిస్తాం
- విశాఖ నగరవాసుల ఆకాంక్షలు నెరవేరాయి
- గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పీఠం కూటమి కైవసం,
- పెద్దన్న పాత్ర పోషించిన అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్
- జీవీఎంసీ మేయర్ పై ఎన్డీయే కూటమి ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది.
- 74 మంది కూటమి నేతలు హాజరై అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటేశారు.





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి ఏప్రిల్ 18 :**మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని ప్రెసైడింగ్ అధికారి అవిశ్వా స తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదించారు అని జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద మొట్టమొదటిగా అధికారికం గా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తో కలిసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకా పల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ గారు మీడియాకు తెలియజేశారు.74 మంది కూటమి నేతలు హాజరై అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటేశారు అని న్యాయం ధర్మం గెలిచాయి అన్నారు.నాలుగేళ్లు కాలం పాటు నగరంలో అభివృద్ధి కుంటుపడిందని మేయర్ పీఠం మీద కూటమి అభ్యర్థి విజయంతో విశాఖ నగరవాసుల ఆకాంక్షలు నెరవేరాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారికంగా కూటమి అభ్యర్థిని ప్రకటిస్తామని తెలియజే శారు.కూటమి పాలనలో విశాఖ నగరం ను మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం అన్నారు. జీవీఎంసీలో అవిశ్వాసం నెగ్గి నగరాభివృద్ధి పాటుపడేందుకు కృషి చేసి ప్రతి కార్పొరేటర్లు కు అభినందనలు తెలియజేశారు.ఏకతాటిపై నిలిచి అవిశ్వాస తీర్మానాన్ని గెలిపించిన కూటమి ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# పిఏసి మెంబెర్ ముద్రగడను కలిసిన మాజీ మంత్రి తోట నరసింహం

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 19:**మాజీమంత్రి, వైసిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ ముద్రగడ పద్మనాభంను మాజీ మంత్రి తోట నరసింహం కిర్లంపూడిలో ముద్రగడ నివాసంలో ముద్రగడ పద్మనాభంను, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోట రాంజీ పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్. మరియు ఎలక్ట్రికల్ వ్యర్థాలు. అవగాహనా ర్యాలీ.



**హుకుంపేట పెన్ పవర్.ఏప్రిల్ 19** హుకుంపేట మండల్ కేంద్రం పంచాయతీ లో సర్పంచ్ సమిడ. పూర్ణిమ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం లో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించి ర్యాలీ చేసారు, ఒక్కసారి ఉపయోగం చేసే.ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలి.అని ప్రతిజ్ఞ చేసారు.. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పూర్ణిమ, సెక్రటరీ సత్యనారాయణ,
ఎమ్. ఈ. వో. ఈశ్వర్ రావు, ఎంపీడీఓ ఆఫీస్
ఏ. వో. సన్యాసి రావ్,అంగన్వాడీ సూపెర్వైజర్ అప్పలనర్సమ్మ, వి. అర్. పి. రామయ్య,సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ తీచర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డగా ఆదరించారు

- 4 వసంతాల మేయర్ పదవి సంతృప్తినిచ్చింది .
- ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగింది.
- సహకరించిన విశాఖ నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు.
- విశాఖ నగర అభివృద్ధిలో భాగస్వామ్యం నా అదృష్టం.
- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 19** మహా విశాఖ నగరపాలక సంస్థకు నాలుగు వసంతాలపాటు మేయర్ గా పదవిని బాధ్యతతో నిర్వర్తించినందుకు, విశాఖ నగర ప్రజలకు సేవలను, సంక్షేమ పథకాలను అందించినందుకు, మౌలిక సదుపాయాలను కల్పించినందుకు చాలా సంతృప్తినిచ్చిందని , సహకరించిన విశాఖ నగర ప్రజలకు,ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలును విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు విశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని, పార్టీలకు అతీతంగా ప్రతి కార్పొరేటర్ కు సమదృష్టితో మనస్ఫూర్తిగా నిధులు కేటాయిస్తూ విశాఖ అభివృద్ధికి కృషి చేశానని, ఈ 4 సంవత్సరాలలో ఎంతో జటిలమైన సమస్యలను పరిష్కరించామని , కరోనా వ్యాప్తి సమయంలో ప్రజలకు అండగా ఉంటూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపామన్నారు.ముఖ్యంగా అడివి వరం నుండి గోశాల రోడ్డు, జగదాంబ నుండి పూర్ణ మార్కెట్ పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్లు, "బస్ బే" లు, జంక్షన్ల అభివృద్ధి మొదలైనవి చేపట్టడం జరిగిందని. నేడు నాకు వ్యతిరేకంగా ఓటు వేసిన ప్రతి కార్పొరేటర్ కు తెలుసని వారికి నిధులు కేటాయింపులో ఎటువంటి వివక్షతను చూపలేదని అలాగే నాలుగు సంవత్సరాల ఒక నెలపాటు మేయర్ క్యాంప్ కార్యాలయం నా సొంత భవనాన్ని వినియోగించుకున్నందున కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని , అలాగే విశాఖ నగరం మరో ఢిల్లీ కాకూడదని ఉద్దేశంతో విశాఖ నగరం కాలుష్యానికి గురికాకుండా, ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావిస్తూ ప్రతి సోమవారం తమ సొంత వాహనాన్ని వదిలి ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జీవీఎంసీ కి రావడంతో పాటు జీవీఎంసీ ఉద్యోగులను కూడా వారి వాహనాలను వదిలి వచ్చేలా అవగాహన కల్పించామన్నారు. జీవీఎంసీ మేయర్ గా తమ క్యాంపు కార్యాలయంలో జీవీఎంసీ ఏర్పాటుచేసిన ప్రతి వస్తువును తిరిగి జీవీఎంసీకి అప్పజెప్పడం జరుగుతుందని ఆమె తెలిపారు. విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తూ,నగర ప్రజలకు ఎన్నో సేవలను అందించిన సంతృప్తిని ఆశ్వాదించే భాగ్యానికి నోచుకోకుండా , అన్ని వార్డుల్లో కార్పొరేటర్లకు వార్డు అభివృద్ధి పనులను మేయర్ గా మంజూరు చేసిన నాకు నేడు మేయరు పై అవిశ్వాస తీర్మానం పెట్టిన తీరు ఎంతో కలచి వేసిందని, ఆవేదనకు లోనయ్యానని ఆమె విషాదాన్ని వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో యాదవ కులానికి చెందిన బీసీ మహిళనైన నేను విశాఖ నగర మేయర్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి నేటి వరకు నాలుగు వసంతాల కాలంలో విశాఖ అభివృద్ధిలో భాగస్వామ్యమై నగరాభివృద్ధికి ఎంతో కృషి చేశానని, దేశంలోనే విశాఖ నగరం గర్వించేలా స్వచ్ఛ సర్వేక్షన్ లో ఎన్నో ర్యాంకులు సాధించామని అందుకు ఇప్పటివరకు సహకరించిన నగర ప్రజలకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ,కార్పొరేటర్లకు పార్టీ పెద్దలకు మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారికి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వారికి, మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ వారికి,మాజీ శాసనసభ్యులు కర్ణం ధర్మశ్రీ వారికి, కురసాల కన్నబాబు వారికి మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, రిపోర్టర్లకు, కెమెరామెన్లకు, మరీ ముఖ్యంగా నా విశాఖ నగర ప్రజలుకు ప్రత్యేక ధన్యవాదాలను తెలుపుతూ మేయర్ గా సెలవు తీసు కుంటున్నాని నగర మేయర్ శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## సంస్థాగత ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పించాలి





- ప్రస్తుత మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శుల వల్ల పార్టీకి పెను ప్రమాదం.
- నారా చంద్రబాబు నాయుడు జైలుకెళ్లిన సమయంలో తాము పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేశాము.
- అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, టీడిపి నాయకులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 19.**మండల టిడిపి పార్టీలో స్వార్థపూరిత రాజకీయ నాయకుల వల్ల పార్టీకి భారీ నష్టం కలుగుతుందని, ఆసమర్థ నాయకుల స్వార్ధ ప్రయోజనాలకు నిస్వార్ధ పార్టీ నాయకులు, కార్యకర్తలు బలి అయిపోతున్నారని, మండలంలో సముచితస్థానంలో ఆ సమర్థ నాయకులు ఉండడం వల్లే మండల టిడిపి పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని అరకు పార్లమెంట్ టిడిపి ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగిశాస్త్రిబాబు అన్నారు. మండల కేంద్రంలో శనివారం మండల టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో టిడిపి పార్టీ సంస్థాగత ఎన్నికల్లో ఐదు సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేసిన వారిని సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.
మండల టిడిపి పార్టీలో ప్రస్తుతం ఉన్న అధ్యక్ష కార్యదర్శుల వల్ల పార్టీకి తీవ్రం నష్టం కలుగుతుందని, వారి అసమర్థత వలన పార్టీకి పెను ప్రమాదం పొంచి ఉంది అన్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి అవకాశం ఇవ్వకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ అభివృద్ధికి ఇప్పుడున్న మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు పనిచేయలేదని, గతంలో ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. గతంలో స్కిల్ డెవలప్మెంట్ కేసులో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైలుకెళ్లిన సమయంలో ఇప్పుడున్న అధ్యక్ష కార్యదర్శులు చంద్రబాబు తప్పు చేశారు కాబట్టి జైలుకెళ్లాడని చెప్పుకుంటూ తిరగారని, అప్పట్లో కనీసం ఆయన అరెస్టు కొరకు స్పందించలేదన్నారు. అప్పటి ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఎటువంటి తప్పులు చేయకపోయినా గత ప్రభుత్వం తప్పుడు కేసులో ఇరికించారని నిరసన తెలియజేస్తు తాము మాత్రమే పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టమని అన్నారు. ప్రస్తుత మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరము కావస్తున్న నేటికీ ఒక్కసారి కూడ 23 పంచాయితీలలో పార్టీ సమావేశం ఏర్పాటు చేసిన దాఖలాలు లేవన్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పించకపోతే జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి దృష్టికి, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్ల శ్రీనివాస్ దృష్టికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కారం అయేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. ప్రస్తుత మండల అధ్యక్ష కార్యదర్శుల తీరుతో మండలంలో టిడిపి పార్టీకి పెనుప్రమాదం పొంచి ఉందన్నారు. పార్టీని బలోపేతం చేయకుండా తిరోగమనానికి పాల్పడుతున్న ఈ నాయకుల పై అధిష్టానం దృష్టి పెట్టి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు రాణసింగి నీలకంఠం పాత్రో, దారెల వైస్ సర్పంచ్ దిల్ నాయక్, యూనిట్ ఇంచార్జ్ లు కూడ సుబ్రహ్మణ్యం, కిముడు రామదాసు, పెనుమాలి చిరంజీవి, వార్డ్ మెంబర్స్ భాస్కరరావు, వెంకట్రావు, కామేశ్వరరావు, బూత్ కమిటీ ఇన్చార్జి లు పరశురాం, గోపాల్, సీనియర్ నాయకులు రఘునాథ్, జాంబీరి రామన్న, సదానందం, నాగేశ్వరరావు, బాలన్న, భగీరథి తదితరులు పాల్గొన్నారు.

## వేములపూడిలో అరకోటి భూమి కబ్జా





**-ఊరి మధ్యలో విలువైన భూమి ఆక్రమణ**
**-వేములపూడిలో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువు**

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఏప్రిల్ 19) :**నాయకుల అండదండలు ఉన్నాయో లేక అధికారులతో కుమ్మక్కయ్యాడో కానీ వేములపూడి నడిబొడ్డులో సుమారు 50 లక్షల విలువచేసే ప్రభుత్వ భూమిలో దర్జాగా షెడ్డు నిర్మాణం చేస్తున్నాడు ఆ ఆసామి. స్థానికుల కథనం ప్రకారం చింతల నానాజీ అనే వ్యక్తి గత కొంతకాలంగా ప్రభుత్వ భూమిపై కన్నేశాడు. వేములపూడి నడిబొడ్డున రోడ్డుకి ఆనుకొని ఉన్న భూమిలో షెడ్డు నిర్మాణం కోసం భూమిని చదును చేశాడు. ఈ షెడ్డు నిర్మాణం పునాది స్థాయిలో ఉండగానే తహాశీల్దార్ కు ఫిర్యాదు అందడంతో పిలిచి హెచ్చరించినట్లు సమాచారం. అయితే కొద్ది రోజులు ఆ నిర్మాణం జోలికి పోకుండా మౌనంగా ఉన్నాడు. తరువాత నాయకులే హామీ ఇచ్చారో లేక అధికారులు కుమ్మక్కయ్యారో గాని మళ్ళీ జోరుగా నిర్మాణం ప్రారంభించాడు. కొద్ది రోజుల్లోనే షెడ్డు నిర్మాణం చకచకా జరిగిపోయింది. రోజు అటువైపు తిరిగే పంచాయతీ సెక్రటరీ గాని, మిగతా అధికారులు గానీ అటువైపు కన్నెత్తి చూడలేదు. అటువైపు చూడకూడదు అనుకున్నారో, లేక నిజంగానే చూడలేదో కానీ నానాజీ మాత్రం ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాన్ని పూర్తి చేశాడు. ఇంత విలువైన భూమి ఆక్రమణకు గురైనా నాయకులు గాని అధికారులు గాని స్పందించకపోవడం పట్ల స్థానికంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎవరూ స్పందించకపోవడంతో విషయాన్ని స్థానికులు మీడియా దృష్టికి తీసుకువచ్చారు. ఒకరకంగా వేములపూడి పంచాయతీలో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువైందని చెప్పవచ్చు. ఎందుచేతనంటే పంచాయతీ శివార్లలో అడవిరాజులు గుడికి సమీపంలో సుమారు 75 సంవత్సరాల వయసు గల భారీ వృక్షం ఇటీవల కురిసిన వర్షాలకు, గాలులకు నేల కూలింది. అయితే నిబంధనల ప్రకారం అధికారులు వేలం నిర్వహించి చెట్టును విక్రయించాల్సి ఉండగా, కనీసం పట్టించుకోలేదు. దీంతో అక్రమార్కులు దర్జాగా నేలకొరిగిన చెట్టును ముక్కలుగా నరికి పట్టుకుపోయారు. అయినప్పటికీ అధికారుల నుండి ఎలాంటి చలనం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా భూమిని స్వాధీనం చేసుకోవడమే కాకుండా, చెట్టును తరలించుకుపోయిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రతిష్టాత్మక స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర



కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.పి.శివానంద



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 18 :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ప్రతిష్టాత్మక స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం అయిన శనివారం న కింగ్ జార్జ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.పి.శివానంద థీమ్ అయిన ఈ - వ్యర్థా లుమీద ఆసుపత్రి డాక్టర్స్ నర్సులు మరియు సిబ్బందితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ వ్యర్థాలు అయిన ఎయిర్ కండిషనర్స్, బ్యాటరీస్ ల్ ఈ డి లైట్స్ డెస్క్ టాప్స్ క్యాట్రిడ్జ్ లు మొబైల్ ఫోన్ లు, ఫాన్స్, సీపీయూ లు మొదలైనవి భూమిలో కలిసి పోవడం సముద్ర జలాలకు కూడా ప్రమా దకరం అని పర్యావరణానికి ముప్పు వాటిల్లు తుందని క్యాన్సర్ కి కూడా ఇది ఒక కారణం కాబట్టి, అందరూ ఈ వ్యర్థాలు బయట పడవే యకుండా రీసైక్లింగ్ చేసే సంస్థలకు అందచేసి ఈ వ్యర్థాల వలన కలిగే నష్టాలను తగ్గించడానికి కృషి చేయాలి అని అవగాహన కల్పించారు. తర్వాత హాస్పిటల్ లో ఈ వ్యర్థాల మీద ర్యాలీ నిర్వహించారు. అన్ని విభాగాలలో ఉన్న ఈ వ్యర్థాలను సేకరించగా వచ్చిన 2 టన్నులు ప్రభు త్వం మరియు కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం ఈ వ్యర్థాల నిర్వహణ సంస్థకు అప్పగించడానికి సేకరించడం జరిగింది
ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్.పి.శి వానంద తో పాటు డిప్యూటీ సూపరింటెండెంట్లు డా.డి. రాధాకృష్ణన్, డా.జి.వాసవిలత, డా.వి.ర వి, డిసిఎస్ఆర్.ఎం.ఓ డా. జి.మెహర్ కుమార్, అడ్మినిస్ట్రేటర్ బి. వి. రమణ, స్వచ్ఛ ఆంధ్ర నోడ ల్ అధికారి డా.ఏ.రాజేష్, నర్సింగ్ సూపరిం టెం డెంట్లు సి.హెచ్.పద్మావతి. ఎన్.కల్పనా మౌ ళి, మినిస్టీరియల్ సిబ్బంది మరియు నర్సింగ్ స్టూ డెంట్స్ ఈ యొక్క కార్యక్రమం లో పాల్గొన్నారు.

## 23వ తేదీన మండల సర్వసభ్య సమావేశం

ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 19:** గూడెం కొత్తవీధి మండలం ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 23వ తేదీ బుధవారం ఉదయం 11 గంటల నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించటం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.1994 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం అనుసరించి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, కావున ఎంపీపీ,జడ్పీటీసీ,వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

## కెమికల్ కళాశాలలో జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలు




**విశాఖ పెన్ పవర్ ఏప్రిల్ 19:**విశాఖపట్నం నందు గల ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి రమణ గారి ఆధ్వర్యంలో జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలు (తేదీ 14-4-20 25 నుండి 20-4-2025వ తేదీ) లో భాగం గా 19-4-2025 న విశాఖపట్నం జోన్-1, రీజనల్ ఫైర్ ఆఫీసర్ శ్రీ డి.నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాలలో పార్ట్ టైం కోర్సెస్ గా నిర్వహిస్తున్న ఇండస్ట్రియల్ సేఫ్టీ,కెమికల్ సేఫ్టీ, ఫైర్ సేఫ్టీ వంటి కోర్సెస్ లో విద్యార్థులుగా చేరిన వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రమాదం జరిగితే దానిని ఎలా నివారించాలి, విపత్తుల సమయంలో ఉపయోగించ వలసిన పరికరాల గురించి మరియు ప్రమాదాల సమయంలో సిబ్బంది ఎలా సమయోచితంగా ప్రవర్తించాలి అన్న విషయంపై అవగాహన కల్పించారు. వివిధ పరిశ్రమలలో, భవంతుల లో, స్టోరేజ్ యార్డ్స్ లో జరుగుచున్న అగ్ని ప్రమాదాల నుంచి నివారణ ఉపాయాలను తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. సేఫ్టీ కన్సల్టెంట్ శ్రీ జయంతి లచ్చయ్య ఎలక్ట్రికల్ సేఫ్టీ, ఫైర్ ప్రివెన్షన్ పై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేషనల్ ఫైర్ సర్వీస్ వీక్ సందర్భంగా ఫైర్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించుకోవడం చాలా ఉపయోగకరమని వివరించారు. అదేవిధంగా సేఫ్టీ విద్యార్థులకు ప్రాక్టికల్స్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ వారి ఆధ్వర్యంలో ఫైర్ సర్వీసెస్ ఎమర్జెన్సీ, ప్రిపేర్డ్నెస్ ,రెస్పాన్స్ అండ్ ఫైర్ ఫైటింగ్ టెక్నిక్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి రమణ , సేఫ్టీ కరికులం కో-ఆర్డినేటర్ ఏ.వరహాలు , వి.శ్రీకాంత్ , సేఫ్టీ ఎక్సపెర్ట్స్,సేఫ్టీ మెంబర్స్ మరియు వివిధ పరిశ్రమలలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సేఫ్టీ కోర్సెస్ విద్యార్థులు శ్రీ సిహెచ్ .స్ ఎస్ ప్రసాద్ రావు ,శ్రీ డి.తులసి రావు , శ్రీ జి. కనకయ్య మరియు నాగపూర్ లో గల నేషనల్ ఫైర్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొని ఫైర్ సేఫ్టీ పై అవగాహన కల్పించుకొని ,కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

# మళ్లీ నెల్లూరుకు అనిల్

**నెల్లూరు, ఏప్రిల్ 19, పెన్ పవర్:** మాజీ మంత్రి అనిల్ కుమార్ మరోసారి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుంది. నెల్లూరు పట్టణ నియోజకవర్గం నుంచి రెండు సార్లు గెలిచిన అనిల్ కుమార్ ను 2024 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ నరసరావుపేట ఎంపీగా పంపారు. అప్పట్లో ఎంపీతో పాటు స్థానిక నేతలతో అనిల్ కుమార్ యాదవ్ కు పొసగకపోవడంతో ఆయనను పార్లమెంటుకు పంపాలన్న ఉద్దేశ్యంతో నరసరావుపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా జగన్ నిలబెట్టారు. అయితే గత ఎన్నికల్లో కేవలం మూడు పార్లమెంటు స్థానాల్లోనే గెలవడం, అనిల్ కుమార్ యాదవ్ కూడా ఓటమి పాలు కావడంతో కొన్నాళ్ల నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. అయితే గత కొద్ది రోజుల నుంచి ఆయన తిరిగి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది. వరసగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ తో సమావేశమయిన తర్వాత ఆయనకు క్లారిటీ వచ్చినట్లుంది. అందుకే తిరిగి ఆయన నెల్లూరు జిల్లా పాలిటిక్స్ లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. నెల్లూరు జిల్లాలోనే ఎక్కువగా తిరుగుతూ పార్టీ క్యాడర్ ను తిరిగి ఉత్తేజం చేసే ప్రయత్నం అనిల్ కుమార్ యాదవ్ చేస్తున్నారు. 2024 ఎన్నికల ముందు వరకూ నెల్లూరు జిల్లా వైసీపీకి కంచుకోటగా ఉండేది. కానీ 2024 ఎన్నికల్లో పూర్తిగా ఫ్యాన్ పార్టీ పట్టు కోల్పోయింది. గెలిచే స్థానాల్లో కూడా ఓటమి పాలయింది. ఈ నేపథ్యంలో అనిల్ కుమార్ యాదవ్ ను తిరిగి నెల్లూరు జిల్లాకు పంపాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన మాటలను, ఆహార్యం చూస్తుంటే అర్థమవుతుంది. నెల్లూరు జిల్లా అనిల్ కుమార్ సొంత ప్రాంతం కావడంతో పాటు బీసీ సామాజికవర్గానికి చెందిన నేత కావడంతో అనిల్ ను తిరిగి జిల్లానుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిసింది. ఈ మేరకు జగన్



స్పష్టమైన హామీ ఇవ్వడంతో నెల్లూరు జిల్లాలో తిరిగి పట్టు నిలుపుకునేందుకు అనిల్ కుమార్ యాదవ్ ప్రయత్నిస్తున్నారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉండగా, అధికారంలో ఉండగా ఫైర్ బ్రాండ్ గా ముద్ర పడిన అనిల్ సేవలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే వినియోగించుకోవాలని డిసైడ్ అయినట్లు తెలిసింది.అయితే మరొక ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతుంది. అనిల్ కుమార్ యాదవ్ వెంకటగిరి వైపు పడిందని పెద్దయెత్తున సోషల్ మీడియాలో క్యాంపెయిన్ జరుగుతుంది. అయితే వెంకటగిరిలో ఇప్పటికే ముఖ్యమైన నేత నేదురుమిల్లి రామ్ కుమార్ రెడ్డి ఉండటంతో ఆయనను తప్పించి అనిల్ కుమార్ యాదవ్ ను పంపుతారని అనుకోలేం. ఆయనకు తిరిగి నెల్లూరు టౌన్ నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కనపడుతుంది. అనిల్ కూడా తనకు పట్టున్న నెల్లూరు పట్టణం నుంచి తిరిగి పోటీ చేయాలన్న పట్టుదలతో ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రసుతం నెల్లూరు సిటీ,రురల్ కో ఆర్డినేటర్ గా అనిల్ కుమార్ యాదవ్ కొనసాగుతున్నారు. మొత్తం మీద వైసీపీ ఫైర్ బ్రాండ్ మళ్లీ యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది.

# అమాత్య... యోగం ఎప్పుడు

**విజయవాడ,, ఏప్రిల్ 19, పెన్ పవర్:** జనసేన నేత నాగబాబుకు మంత్రి పదవి అందనంత దూరంలోనే ఉంది. ఆయనకు అస్సలు మంత్రి పదవి వస్తుందా? రాదా? అన్నది అనుమానం ఇప్పుడు అందరిలోనూ బయలుదేరింది. ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయనకు మంత్రి పదవి వస్తుందని, పార్టీ కోసం కష్టపడిన నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడంలో ఎవరికీ అభ్యంతరం ఉండదని పవన్ కల్యాణ్ బహిరంగంగానే చెబుతున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారెవరైనా సరే పదవులు వస్తాయని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ చెప్పిన దాని ప్రకారం ఉగాది నాటికే నాగబాబు మంత్రి పదవి లభిస్తుందని చెప్పారు. అయితే ఉగాది వెళ్లిపోయినా ఇప్పటి వరకూ నాగబాబు మంత్రి పదవిపై ఊసే లేదు. పవన్ కల్యాణ్ చిన్న కుమారుడికి సింగపూర్ లో ప్రమాదం జరగడం, తర్వాత ఆయన వెన్ను నొప్పితో బాధపడుతుండటంతో పాటు కొన్ని సమస్యలతో నాగబాబు మంత్రి పదవి మరికొన్నాళ్లు వాయిదా పడినట్లు తెలిసింది. దీంతో పాటు చంద్రబాబు నాయుడు కూడా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అక్కడి నుంచి పదిహేడో తేదీ నుంచి ఐదు రోజుల పాటు యూరప్ పర్యటనలో ఉంటారు. చంద్రబాబు తన 75వ పుట్టిన రోజు వేడుకలను జరుపుకునేందుకు వెళుతున్నారు. దీంతో పాటు వచ్చే నెల 2వ తేదీన ప్రధాని మోదీ పర్యటన అమరావతిలో ఉండనుంది. అంటే మే మొదటి వారం వరకూ నాగబాబు మంత్రి పదవి గురించి ఆలోచన చేసే అవకాశం ఉండకపోవచ్చు. నాగబాబును పిఠాపురం నియోజకవర్గానికి పంపిన పవన్ కల్యాణ్ అక్కడ పరిస్థితులను చక్కబెట్టాలని భావిస్తున్నారని తెలిసింది. మంత్రి పదవిలో ఉంటే పిఠాపురంలో మరింతగా రాజకీయ ఇబ్బందులు ఎదురవుతాయన్న ఆలోచన కూడా పవన్ చేస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్సీగా ఉండి పిఠాపురంలో అన్నీ చక్కబెట్టేందుకు నాగబాబు సేవలను ఉపయోగించుకుంటే మంచిదని పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు కూడాచెబుతున్నాయి. అందుకే పవన్ కల్యాణ్ కూడా మంత్రి పదవి విషయంలో చంద్రబాబు వద్ద పట్టుబట్టడం లేదని, నిజంగా మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే వెంటనే చంద్రబాబుతో మాట్లాడి గవర్నర్ అపాయింట్ మెంట్ తీసుకుని ప్రమాణ స్వీకారం చేయించేవారంటున్నారు.. కుటుంబంలో ఇద్దం మంత్రివర్గంలో ఉంటే పార్టీని బలోపేతం చేయడం కుదరదని కూడా పవన్ కల్యాణ్ భావిస్తున్నారని అంటున్నారు. అందుకే నాగబాబుకు పిఠాపురం బాధ్యతలను అప్పగించి తాను జిల్లాల పర్యటనలు చేయించాలన్న ఉద్దేశ్యంతో పవన్ కల్యాణ్ ఉన్నట్లు చెబుతున్నారు. ఏమాత్రం పవన్ కల్యాణ్ కు ఆలోచన ఉన్నా వెంటనే మంత్రి పదవి విషయం చంద్రబాబు వద్ద ప్రస్తావించే వారంటున్నారు. దీంతో పాటు ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ జరిపితే చంద్రబాబుకు కూడా తలనొప్పిగా ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వస్తున్న నేపథ్యంలో నాగబాబుకు మంత్రి పదవి ఇప్పట్లో లేనట్లేనన్న ప్రచారం మాత్రం జనసేన లో బాగా వినపడుతుంది.

# రోజాకు జనసేన వార్నింగ్



**తిరుపతి, ఏప్రిల్ 19,పెన్ పవర్:** తిరుమల గోశాల వివాదం రచ్చ రచ్చ అవుతోంది. గోవుల మరణాలపై వైసీపీ వర్సెస్ టీడీపీ యుద్ధమే జరుగుతోంది. భూమనకు మద్దతుగా గురువారం రోజా ఎంట్రీ ఇచ్చారు. అయితే, టీటీడీనో, టీడీపీనో విమర్శించకుండా పవన్ కల్యాణ్‌పైనే ఎక్కువగా అటాక్ చేస్తూ మైండ్ గేమ్ ఆడారు ఆర్కే రోజా. సనాతన ధర్మాన్ని కాపాడుతానని చెబుతున్న పవన్ కల్యాణే.. టీటీడీ అరాచకాలు, గోవుల మృతిపై సమాధానం చెప్పాలని నిలదీశారు. తిరుమల వెంకన్నతో పెట్టుకుంటే ఎవరికీ పుట్టగతులు ఉండవని.. పవన్‌కు కూడా ఇటీవలే ఈ విషయం అనుభవంలోకి వచ్చిందంటూ.. పరోక్షంగా మార్క్ శంకర్ ఘటనను ప్రస్తావిస్తూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు.తమ సేనానిని రోజా అన్నేసి మాటలు అంటుంటే జనసైనికులు ఊరుకుంటారా? ఆ పార్టీ సీనియర్ లీడర్ బొలిశెట్టి సత్యనారాయణ, జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్‌లు రంగంలోకి దిగారు. రోజాకు అర్థమయ్యే భాషలోనే ఘాటైన విమర్శలు చేశారు. గోశాల ఘటనపై భూమన కరుణాకర్‌రెడ్డి డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు.కరుణాకర్‌రెడ్డి హారతి డ్రామా ఆడారని.. ఇప్పుడు గోవుల డ్రామా ఆడుతున్నారని జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ మండిపడ్డారు. భూమాన వలన తిరుమల ప్రతిష్ఠ దిగజారిందన్నారు. గోశాలకు వెళ్లనివ్వడం లేదని కరుణాకర్ రెడ్డి అనడం పచ్చి అబద్ధమన్నారు. ఇక, రోజాను మాటలతో చెడుగుడు ఆడుకున్నారు బొలిశెట్టి. ఆర్కే రోజా.. ఆడా, మగా, హిజ్రా కూడా కాని.. నాల్గవ జాతికి చెందిన వ్యక్తి అంటూ ఫైర్ అయ్యారు. రోజా గతంలో దర్శనం టికెట్లు బ్లాక్‌లో అమ్ముకొని కోట్లు గడించారని విమర్శించారు. ఇప్పుడా దందా ఆగిపోవడంతో.. తిరుమలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జనసేన విశాఖ కార్పొరేటర్, ఫైర్ బ్రాండ్ లీడర్.. మూర్తియాదవ్ మరింత రెచ్చిపోయారు. టీటీడీ చైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల కొండపై అన్యమత ప్రచారానికి ఒడిగట్టారని విమర్శించారు. ఇప్పుడు గోశాల వివాదం తీసుకువచ్చి తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.రోజా.. చిత్తూరు చిత్రాంగి అని.. ఐరన్ లెగ్ లేడీ అంటూ మండిపడ్డారు మూర్తి యాదవ్. రోజా తన ఐరన్ లెగ్‌తో వైజాగ్ ఋషికొండ ప్యాలెస్‌కు గృహ ప్రవేశం చేశారని.. అది ఇప్పటికీ అలాగే ఉండిపోయిందని ఎద్దేవా చేశారు. నగరి ప్రజలు రోజా నడ్డి విరిచిన ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. రోజా ఆ చిత్రాలలో నటించలేదని తిరుమలలో ప్రమాణం చేయగలరా? అని ప్రశ్నించారు మూర్తి యాదవ్.టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ వైజాగ్ వాడు అంటూ చులకన చేసి మాట్లాడారని రోజాను తప్పుబట్టారు. వారం రోజులలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు బహిరంగ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. రోజా సారీ చెప్పకపోతే.. ఆమెను వైజాగ్‌లో అడుగుపెట్టనివ్వమని సవాల్ చేశారు మూర్తి యాదవ్.

## ఎమ్మెల్యే బెదిరింపులపై విచారణ షురూ..

**కడప, ఏప్రిల్ 19, పెన్ పవర్:** రాయలసీమ రాజకీయాలు అదో టైప్. అక్కడ నేతలే ఎవ్రిథింగ్. ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే ఏదైనా జరగాలి. అక్కడ నో రూల్స్. నో చట్టం. ఓన్లీ డిక్టేటర్‌షిప్. కాదూ కూడదు అంటే రక్తచరిత్రనే. దశాబ్దాలుగా అదే తీరు. గతంలో ఫ్యాక్షనిస్టులు ఇలాంటి దందాలు చేసేవారు. ఆ తర్వాత ఫ్యాక్షన్ ఖద్దరు చొక్కా తొడగడంతో.. రాజకీయ నేతలే రాయలసీమను శాసించారు. ఇదంతా గతం. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. చట్టం ఎవరికీ చుట్టం కాదంటోంది. కానీ, ఇప్పటికీ అక్కడక్కడా పాత వాసనలు కనిపిస్తూనే ఉన్నాయి. ఫ్యాక్షన్ మార్క్ ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఉదంతం కడప జిల్లాలో చర్చనీయాంశమైంది. ఏపీలోనూ రీసౌండ్ వస్తోంది. బీజేపీకి చెందిన జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. కడప జిల్లాలో అల్ట్రాటెక్ సిమెంట్స్‌ను ఎమ్మెల్యే బెదిరిస్తున్నట్టు చెబుతున్నారు. సంస్థలో ప్రతి పనికి సంబంధించిన అన్ని కాంట్రాక్టులను తనకు, తన వారికే ఇవ్వాలని ఎమ్మెల్యే పట్టుబడుతున్నారని అల్ట్రాటెక్ సిమెంట్స్ యాజమాన్యం ఆరోపిస్తోంది. ఇప్పటికే ఆదినారాయణరెడ్డికి కొన్ని కాంట్రాక్టులు ఇచ్చామని, అన్ని కాంట్రాక్టులు శాసనసభ్యుడికే ఇవ్వడం సాధ్యం కాదని ఆ సంస్థ చెబుతోంది. ఆయన చెప్పినట్లు చేయకపోవడంతో తమ సిమెంట్ ఫ్యాక్టరీలకు రావాల్సిన ముడి పదార్థాల సరఫరాను ఆదినారాయణరెడ్డి అడ్డుకుంటున్నారని అల్ట్రాటెక్ కంపెనీ అంటోంది. సిమెంట్ పరిశ్రమలకు లారీలు వెళ్లకుండా వాహనాలు అడ్డుపెట్టి, తన మనుషులను కాపలా పెట్టారని చెబుతోంది.చిలమకూరు ప్లాంట్‌లో సిమెంట్ ఉత్పత్తి ఆగిపోయిందని, యర్రగుంట్ల ప్లాంట్‌లోనూ ఉత్పత్తి ఆగిపోయే పరిస్థితి రావడంతో.. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని అల్ట్రాటెక్ వెల్లడించింది. ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన కలెక్టర్.. వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు జగదీశ్వర్‌రెడ్డితో సహా పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అల్ట్రాటెక్ సిమెంట్స్‌కు ముడి పదార్థాల రవాణా పునరుద్ధరించారు.తనపై వచ్చిన ఆరోపణలపై ఆదినారాయణరెడ్డి స్పందించారు. అల్ట్రాటెక్ సిమెంట్స్ యాజమాన్యం వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని %మీూా% అన్నారు. ఎన్నిసార్లు చెప్పినా తీరు మార్చుకోవడం లేదని చెప్పారు. స్థానికులకు ఉపాధి దొరుకుతుందనే ఉద్దేశంతోనే గతంలో ఫ్యాక్టరీ నిర్మాణానికి సహకరించామని గుర్తుచేశారు. అల్ట్రాటెక్ సిమెంట్స్ తీరుతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని.. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లానని %మీూా% చెబుతున్నారు. విదేశీ పర్యటన నుంచి ముఖ్యమంత్రి తిరిగొచ్చాక స్వయంగా కలిసి పరిస్థితి వివరిస్తానన్నారు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి.

## తిరుమల గోశాలలో ఏం జరుగుతోంది...

**తిరుమల, ఏప్రిల్ 19, పెన్ పవర్:** తిరుపతి శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాల చుట్టూ రాజకీయ వివాదం రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. వైసీపీ నాయకుడు, మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి..గత 3నెలల్లో టీటీడీ గోశాలలో 100కు పైగా గోవులు చనిపోయాయని ఆరోపించడంతో ఈ వివాదం మొదలైంది. అయితే గోవుల మరణాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, టీటీడీ నిర్లక్ష్యం కారణమని సంచలన వ్యాఖ్యలు చేశారు.గోశాల నిర్వహణలో లోపాలు, గోవులకు సరైన ఆహారం, వైద్య సంరక్షణ లేకపోవడం వల్లే ఈ మరణాలు సంభవించాయని భూమన ఆరోపించారు. అంతేకాక, గోశాల నిర్వహణ బాధ్యతలు అనుభవంలేని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌కు అప్పగించారని విమర్శించారు. అయితే భూమున కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై స్పందించిన టీటీడీ వాటిని తోసిపుచ్చింది.గోశాలలో 100 గోవులు చనిపోయాయనే వాదనలను ఫేక్ న్యూస్ గా అభివర్ణించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న చనిపోయిన గోవుల ఫొటోలు టీటీడీ గోశాలకు సంబంధించినవి కావని స్పష్టం చేసింది. అసలు భూమన ఈ విషయం ఎందుకు బయటకు చెప్పారనే దానిపై బీఆర్ నాయుడు వివరిస్తూ సస్పెండ్ అయిన మాజీ గోశాల అధికారి హరినాథ్ రెడ్డి ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని భూమున ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ వివాదం నేపథ్యంలో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు, బోర్డు సభ్యుడు జి. భాను ప్రకాష్ రెడ్డి గోశాలను సందర్శించి, గోవులకు సరైన ఆహారం, వైద్య సదుపాయాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. గత మూడు నెలల్లో 40-43 గోవులు వృద్ధాప్యం, వ్యాధుల కారణంగా మరణించాయని..ఇది సహజమైనదని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.అయితే ఈవో చెప్పిన గోవుల సంఖ్యపై భూమన మరోసారి సందేహం వ్యక్తం చేస్తూ టీటీడీ అధికారులు, ఛైర్మన్, సీఎం చంద్రబాబు ఇచ్చిన సమాచారం వైరుధ్యంగా ఉందని విమర్శించారు. దీనిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మరోసారి స్ట్రాంక్ కౌంటర్ ఇచ్చారు. ఆనాటి ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే భూమన కూటమి ప్రభుత్వంపై బురదచల్లే కార్యక్రమం చేస్తున్నాడని మండిపడ్డారు.అసలు హరినాథ్ రెడ్డి అన్నింటికి తెగించి భూమనకు సమాచారం ఇవ్వడం, దాన్ని వైసీపీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ చేయడంతో విస్తృతంగా ప్రచారం చేయడం వెనుక అనేక ఆసక్తికరమైన విషయాలు దాగున్నాయట. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకాగానే టీటీడీని సమూళంగా ప్రక్షాళన చేయాలని భావించి వెంటనే చర్యలు చేపట్టింది.అందులో భాగంగా శ్రీవారి గోశాలపై విజిలెన్స్ విచారణ జరిపించింది. దీంతో నివేదిక బయటకు వచ్చింది. టీటీడీలో జరిగిన అక్రమాలను వెలికి తీయడంతో పాటు భవిష్యత్ లో అలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా విజిలెన్స్ నివేదిక బయటకు రాబోతుందని తెలిసిన వెంటనే వైసీపీ నేతలు ముందుగా గోశాలపై ఆరోపణలు చేయడం ప్రారంభించారంట. 100 ఆవులు చనిపోయినట్లు ప్రచారానికి తెరతీశారు. వైసీపీ సోషల్ మీడియా మొత్తం ఇలాంటి పోస్టులతోనే నిండిపోయిందట.గత ప్రభుత్వంలో టీటీడీలో జరిగిన దారుణాలు ఎక్కడ బయట పడతాయో అన్న భయంతో ముందుగానే రోడ్డెక్కి నిందలు వేస్తున్న వైసీపీ నేతల ప్రయత్నాల్లో భాగంగానే టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కూటమి సర్కార్ పై లేనిపోని నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నాడని తెలుగు తమ్ముళ్లు ఆరోపిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఆ నేరాలు ఘోరాలు జరిగాయని%ౌా%అవన్నీ కూటమి సర్కార్ పై రుద్దే ప్రయత్నం భూమన చేస్తున్నాడని మండిపడుతున్నారంట.వైసీపీ హయాంలో చాలా చోట్ల గోవులు లేకుండానే దాణా కొనుగోలు అంటూ భారీ అవినీతి చేసినట్లు విజిలెన్స్ నివేదికలో బయటపడిందట. అంతేకాదు గోవులకు నాసిరకం దాణా, కాలం చెల్లిన మందులు ఇచ్చి నోరులేని మూగజీవాల ప్రాణాలను బలిగొన్నట్లు రిపోర్టులో ఉందట. ఇవన్నీ ఎక్కడ బయటపడి తమ మెడకు చుట్టుకుంటాయో అన్న అనుమానంతోనే భూమన ఫేక్ ఫోటోలతో టీటీడీ ప్రతిష్టే కాదు..కూటమి సర్కార్ పై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని అంతా టాక్ విన్పిస్తోంది. మరి గోశాల వివాదం ఇంతటితో ఆగిపోతుందా..మరిన్ని మలుపులు తిరుగుతుందా అనేది చూడాలి.

## ఏపీ ఎంపీల్లో విజయనగరమే టాప్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ నుంచి 25 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అందులో తెలుగుదేశం పార్టీ నుంచి 16, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు, బిజెపి నుంచి ముగ్గురు, జనసేన నుంచి ఇద్దరు ఉన్నారు. అయితే వీరు పార్లమెంటుకు హాజరవుతున్న తీరు, సభలో వారు లేవనెత్తుతున్న ప్రశ్నలు, చర్చల్లో పాల్గొనడం పై ఓ రిపోర్టు విడుదలైంది. ఎంపీల పనితీరుపై పిఆర్ఎస్ ఇండియా సమాచారం సేకరించింది. 18వ లోక్సభ బడ్జెట్ సమావేశాలు ఇటీవల ముగిసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ రిపోర్టు నివేదికను బయటపెట్టింది పిఆర్ఎస్ ఇండియా. ఎంపీల హాజరు విషయానికి వస్తే.. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, అమలాపురం ఎంపీ జిఎం హరీష్ 99% పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు. విశాఖ ఎంపీ శ్రీ భరత్ 97%, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు 93% తో రెండు మూడు స్థానాల్లో ఉన్నారు. హాజరులో ముందున్నది వీరే పార్లమెంటుకు 90 శాతానికి పైగా హాజరైన వారిలో ఏడుగురు ఎంపీలు ఉన్నారు. వారిలో కలిసేట్టి అప్పలనాయుడు, జిఎం హరీష్, శ్రీ భరత్, దగ్గుమల్ల ప్రసాదరావు, బస్తీపాటి నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ ఉన్నారు. అయితే వీరంతా తొలిసారిగా ఎంపీలుగా ఎన్నికైన వారే. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ అవినాష్ రెడ్డి 54% హాజరుతో చివరి స్థానంలో ఉన్నారు.లోక్సభలో ప్రశ్నలు వేయడంలో సైతం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మొదటి స్థానంలో ఉన్నారు. ఆయన ఏకంగా 89 ప్రశ్నలు వేసి రికార్డు సృష్టించారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి 84 ప్రశ్నలతో రెండవ స్థానంలో నిలిచారు. చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ 82 ప్రశ్నలు వేసి మూడో స్థానంలో నిలిచారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అత్యల్పంగా 22 ప్రశ్నలు అడిగారు.లోక్సభలో విషయానికి వస్తే తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు 22 చర్చల్లో పాల్గొని టాప్ గా నిలిచారు. వైయస్సార్సీపీకి చెందిన తిరుపతి ఎంపీ గురుమూర్తి 19 చర్చలతో రెండవ స్థానంలో నిలిచారు. జనసేన కు చెందిన మచిలీపట్నం ఎంపీ బాలసౌరి 18 చర్చలతో మూడో స్థానంలో ఉన్నారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాత్రం కేవలం ఒకే చర్చలో మాత్రమే పాల్గొన్నారు. అయితే ఏపీ నుంచి 25 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ ఏపీ సమస్యలపై వారు ప్రశ్నించడం లేదన్న విమర్శ ఉంది. అయితే పార్లమెంటుకు ఎన్నికైన వారు మాత్రం హాజరు వేసుకోవడం, ప్రశ్నలు వేయడం, చర్చల్లో పాల్గొనడం లో ముందు వరుసలో నిలవడం విశేషం.

# టిమ్ డేవిడ్ అరుదైన రికార్డ్.. ఈ సీజన్‌లో ఎవరికీ సాధ్యం కాలేదు



హైదరాబాద్ పెన్ పవర్: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫినిషర్ టిమ్ డేవిడ్ ప్రస్తుత ఐపీఎల్ సీజన్ లో అదరగొడుతున్నాడు. ఎవరు ఆడినా ఆడకపోయినా ఈ ఆసీస్ స్టార్ జట్టులో నిలకడగా ఆడుతూ తన పాత్రకు న్యాయం చేస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచ్ ల్లో 160 కి పైగా స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేసి సూపర్ ఫామ్ లో ఉన్నాడు. శుక్రవారం (ఏప్రిల్ 18) చిన్న స్వామి వేదికగా పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో ఒక్కడే హాఫ్ సెంచరీ చేసి ఆర్సీబీ పరువు కాపాడాడు. 26 బంతుల్లోనే 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 50 పరుగులు చేసి మ్యాచ్ మొత్తంలో టాప్ స్కోరర్ గా నిలిచాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. ఒక దశలో 42 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. 14 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్ లో టిమ్ డేవిడ్ ఒక్కడే లోయర్ ఆర్డర్ తో కలిసి జట్టు స్కోర్ ను 95 పరుగులకు చేర్చాడు. ఈ మ్యాచ్ లో ఆర్సీబీ ఓడిపోయినా ఈ ఆసీస్ స్టార్ బ్యాటింగ్ అభిమానులని ఆకట్టుకుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు డేవిడ్ కు దక్కడం విశేషం. ఓడిపోయినా జట్టులోని ఆటగాడు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకోవడం ఈ సీజన్ లో ఇదే తొలిసారి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు మొత్తం మూడు అవార్డ్స్ డేవిడ్ గెలుచుకున్నాడు. సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్.. సూపర్ సిక్సస్ ఆఫ్ ది మ్యాచ్.. ఆన్ ది గో ఫోర్స్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు గెలుచుకున్నాడు. శుక్రవారం (ఏప్రిల్ 18) రాత్రి వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్న పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో ఆర్సీబీని ఓడించి ఐదో విజయం ఖాతాలో వేసుకుంది. వర్షం కారణంగా 14 ఓవర్లకు కుదించిన పోరులో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ 95/9 స్కోరు చేసింది. అనంతరం పంజాబ్ 12.1 ఓవర్లలోనే 98/5 స్కోరు చేసి గెలిచింది.

# సంజు శాంసన్, ద్రవిడ్ మధ్య విభేదాలు.. క్లారిటీ ఇచ్చిన హెడ్ కోచ్



హైదరాబాద్ పెన్ పవర్: రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు సామ్సన్, ద్రవిడ్ మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ సందర్భంగా సంజు శాంసన్ ను సంప్రదించకుండానే సూపర్ ఓవర్ లో ఎవరిని దించాలో నిర్ణయించినట్టు టాక్. జట్టులో శాంసన్ కంటే ద్రవిడ్ ఎక్కువగా జోక్యం చేసుకుంటున్నాడని కొంతమంది ఆరోపించారు. అయితే ఈ పుకార్లను ఆ జట్టు ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తీవ్రంగా ఖండించారు. శనివారం (ఏప్రిల్ 19) లక్నో సూపర్ జెయింట్స్ తో జరగబోయే మ్యాచ్ కు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో ద్రవిడ్ మాట్లాడారు. శాంసన్, ఫ్రాంచైజీకి మధ్య వస్తున్న వార్తలు "నిరాధారమైనవి" అని తెలిపారు. ప్లేఆఫ్ స్థానం కోసం జట్టు ఐక్యంగా ఉందని ఆయన తెలిపారు. సంజు సామ్సన్ జట్టు సమావేశంలో పాల్గొనడం లేదని, అక్కడ ద్రవిడ్ సహాయక సిబ్బందితో కొంతమంది ఆటగాళ్లతో చర్చలు జరుపుతున్నట్లు చూపించే వీడియో వైరల్ అవుతున్న తరుణంలో ఈ ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. "ఈ నివేదికలు ఎక్కడి నుండి వస్తున్నాయో నాకు తెలియదు. సంజు మరియు నేను ఒకే మాట మీద ఉన్నాము" అని ద్రవిడ్ అన్నాడు. రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ లో మరో కీలక మ్యాచ్ కు సిద్ధమవుతుంది. శనివారం (ఏప్రిల్ 19) లక్నో సూపర్ జెయింట్స్ తో అమీ తుమీ తేల్చుకోనుంది. ఇప్పటివరకు ఆడిన ఏడు మ్యాచ్ ల్లో రాజస్థాన్ కేవలం రెండు మాత్రమే గెలిచింది. నేడు జరగనున్న మ్యాచ్ లో ఓడిపోతే ప్లే ఆఫ్ ఆశలు సంక్లిష్టం అవుతాయి. ఈ మ్యాచ్ లో రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ ఆడతాడా లేదా అనే విషయంలో క్లారిటీ లేదు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో బ్యాటింగ్ చేస్తూ గాయం కారణంగా మధ్యలోనే రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు.

# బాదేసిన బట్లర్.. గుజరాత్ టైటాన్స్‌కు ఐదో విజయం



హైదరాబాద్ పెన్ పవర్: ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ ఐదో విజయం అందుకుంది. సొంతగడ్డపై ఢిల్లీ క్యాపిటల్స్ (%జవశ్రీప్రఱ ఖుజూఱ్‌ఱ్రీం%)తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన డీసీ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని గుజరాత్ 19.2 ఓవర్లలో ఛేదించింది. వన్‌డౌన్ బ్యాటర్ జోస్ బట్లర్ (97బీ 54 బంతుల్లో 48 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. ఓపెనర్ సాయి సుదర్శన్ (36బీ 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (43బీ 33 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) రాణించాడు. చివరి ఓవర్‌లో గుజరాత్ విజయానికి 10 పరుగులు అవసరం కాగా.. రాహుల్ తెవాతియా (11బీ 3 బంతుల్లో) వరుసగా సిక్స్, ఫోర్ కొట్టి మ్యాచ్‌ను ముగించాడు. ఏడు మ్యాచ్‌ల్లో ఢిల్లీకిది ఇది రెండో ఓటమి. ఐపీఎల్‌లో గుజరాత్‌కు ఇదే అత్యధిక విజయవంతమైన లక్ష్యఛేదన. టాస్ ఓడి బ్యాటింగ్‌కు ఢిల్లీ.. బ్యాటర్లందరూ సమష్టిగా రాణించడంతో భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు అభిషేక్ పోరెల్ (18బీ 9 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), కరుణ్ నాయర్ (31బీ 18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించారు. తర్వాత వచ్చిన కేఎల్ రాహుల్ (28బీ 14 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. అక్షర్ పటేల్ (38బీ 32 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు), ట్రిస్టన్ స్టబ్స్ (31బీ 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. చివర్లో అశుతోష్ శర్మ (37బీ 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) విరుచుకుపడ్డాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ (4/41) అర్షద్ ఖాన్, సిరాజ్, ఇషాంత్ శర్మ, సాయి కిశోర్ ఒక్కో వికెట్ పడగొట్టారు

# ఈ మూవీలో ఎన్టీఆర్ ఫైట్స్ ఆ లెవల్లో?





శ్రీవల్లి లుక్‌లో మెరుస్తోంది

మాస్‌ని పదే పదే థియేటర్లకు రప్పించేందుకు ఐటమ్ పాట ఎంత ముఖ్యమో, యాక్షన్ సీన్స్, ఎమోషన్స్ కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా యాక్షన్ పార్ట్ అత్యంత కీలకం. కానీ రొటీన్ ఫైట్స్ తో అన్నిసార్లు మెప్పించడం కుదరదు. ప్రతిసారీ ఏదో ఒక కొత్తదనాన్ని చూపించాలి. అలా చూపించడంలో సక్సెసయ్యారు గనుకే ధూమ్, క్రిష్ ఫ్రాంచైజీలు అంత పెద్ద సక్సెసయ్యాయి. యాక్షన్ అడ్వెంచర్లకు ఎప్పుడూ ఆదరణ దక్కుతుందనడానికి ఇటీవలి బ్లాక్ బస్టర్లు పఠాన్, జవాన్ కూడా ఉదాహరణ.ఇప్పుడు 'వార్ 2'లో హృతిక్ వర్సెస్ ఎన్టీఆర్ పోరాట సన్నివేశాలు ఎలా ఉండబోతున్నాయో! చూడాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఈ మూవీపై దక్షిణాదిన ఆరాలు మొదలయ్యాయి. ఈ సినిమా ఈ ఏడాది దక్షిణాదిన మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో ఒకటిగా పాపులరవ్వడాని కి ఫ్రాంచైజీలోకి ఎన్టీఆర్ ప్రవేశం ఒక కారణం. అందుకే తారక్ ని తెరపై ఎలా చూపించబో తున్నారో చూడాలని అభిమానులు చాలా ఆసక్తిగా వేచి చూస్తున్నారు.తాజా సమాచారం మేరకు ఎన్టీఆర్ యాక్షన్ సీన్స్ నెవ్వర్ బిఫోర్ గా ఉంటాయని, నెక్ట్స్ లెవల్ టేకింగ్ తో రక్తి కట్టిస్తాయని చెబుతున్నారు. బాలీవుడ్ స్టైల్ యాక్షన్ మేకింగ్ కి తారక్ పర్ఫెక్ట్ ఫిట్ అయ్యాడట. మునుపెన్నడూ చూడనంత కొత్తగా తారక్ ని చూస్తారు! అని చెబుతున్నారు. ఎన్టీఆర్ గత సినిమాల్లో యాక్షన్ వేరు.. ఈ సినిమాలో యాక్షన్ వేరు! అని లీక్ అందింది. తారక్ తన కెరీర్ లో అత్యంత స్టైలిష్ గా కనిపించబోతున్న మూవీ కూడా ఇదేనని చెబుతున్నారు.

మన్నారా చోప్రా యొక్క అద్భుతమైన లుక్‌లో మెరుస్తోంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com